వాయిస్ ఆఫ్ ప్రజలు

TGTEL/25/A2649

# వాయిస్ టుడే

VOICE OF PRAJALU

తెలుగు దినపత్రిక

www.Voicetodaynews.com

https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, మార్చి 26, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## అమెరికా విమాన వాహకనౌక లక్ష్యంగా క్షిపణి దాడులు చేశాం: హెచ్చరించిన ఇరాన్ ప్రకటన

ఇరాన్‌పై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ప్రకటించిన రెండు రోజుల అనంతరం, అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. అగ్రరాజ్యం అమెరికాకు చెందిన విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్ లక్ష్యంగా ఇరాన్ క్రూయిజ్ క్షిపణితో దాడులు చేసింది. ఈ మేరకు ఇరాన్ ప్రభుత్వం ప్రకటన చేసింది. యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక వైపు తాము క్రూయిజ్ క్షిపణిని ప్రయోగించామని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రసారం చేసింది. దీనిని అమెరికా ధృవీకరించవలసి ఉంది.



# హైదరాబాద్‌లో ఇంధనానికి కొరత లేదు

## 60 రోజులకు సరిపడా నిల్వలు సిద్ధం

## అపోహలకు లోనవద్దని పోలీసుల విజ్ఞప్తి



హైదరాబాద్, మార్చి 26: నగరంలో ఇంధన కొరత ఉందన్న ప్రచారం పూర్తిగా తప్పుడు సమాచారమని వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. సుమారు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. బంజారాహిల్స్‌లోని టీజీ ఐసీసీసీలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో హరిచందన, అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ ఎన్.శ్వేతలతో పాటు పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జనర్ మాట్లాడుతూ, ఆయిల్ కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగుతున్నాయని, నగర వ్యాప్తంగా ఇంధన సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా సాగుతోందని చెప్పారు. అయితే ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుని వాహనాలకు ఫుల్‌ట్యాంక్ చేయించుకోవడంతో డిమాండ్

(మిగతా 2వ పేజీలో)



## అవమానాలు భరించలేకే పార్టీని వీడుతున్నా: జీవన్‌రెడ్డి

జగిత్యాల, మార్చి 26: కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అవమానాలు భరించలేక పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి ప్రకటించారు. జగిత్యాలలో అనుచరులతో నిర్వహించిన సమావేశంలో ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించిన పార్టీని వీడటం బాధాకరమని, అయినప్పటికీ అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తున్నప్పటికీ రాష్ట్ర నాయకత్వం ఫిరాయింపుదారులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు తాను ఎమ్మెల్సీగా ఉన్నానని, పార్టీకి ఏకైక సభ్యుడిగా ఉన్న తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అన్యాయమని ప్రశ్నించారు. అయినప్పటికీ

(మిగతా 2వ పేజీలో)



### 'ఇందిరమ్మ' పేరుపై దుమారం..

## సభలో తీవ్ర వాగ్వాదం

హైదరాబాద్, మార్చి 26: తెలంగాణ శాసనసభలో 'ఇందిరమ్మ' పేరును ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. భాజపా సభ్యుడు పైడి రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో దొరికే ఇప్పపువ్వుతో తయారు చేసే సారా ఆరోగ్యకరమని పేర్కొన్నారు. దీనికి ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సూచిస్తూ, ఇతర పథకాల మాదిరిగా దీనికి 'ఇందిరమ్మ' పేరు పెట్టవద్దని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి వాకిటి శ్రీహరి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేరును ఇలాంటి సందర్భంలో ప్రస్తావించడం మహిళలను అవమానించినట్లేనని పేర్కొంటూ క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు అనుచితమని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడేందుకు ప్రయత్నించగా స్పీకర్ అవకాశం ఇవ్వలేదు. దీంతో భాజపా సభ్యులు నిలబడి నిరసన వ్యక్తం చేయగా, కాంగ్రెస్ సభ్యులు కూడా ప్రతిస్పందించడంతో సభలో అరుపులు, కేకలు వినిపించాయి. దాదాపు గంటసేపు సభ స్తంభించింది. తరువాత ప్రొటెం స్పీకర్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి జోక్యం చేసుకుని, జీవించి లేని మాజీ ప్రధాని

(మిగతా 2వ పేజీలో)

## బడ్జెట్ సమావేశాలను మరో వారం పొడిగించాలి: హరీశ్‌రావు

సంక్షేమ నిధుల వినియోగంపై ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

వివిధ కార్పొరేషన్లకు కేటాయింపులు

ఖర్చుల్లో భారీ వ్యత్యాసం

ఎస్సీ, ఎస్టీ భూముల పట్టాలపై సమాధానం కోరిన భారాస నేత

రుణమాఫీ అమలుపై అసంతృప్తితో సభ నుంచి వాకౌట్



హైదరాబాద్, మార్చి 26: బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి కేటాయించిన నిధులను ప్రభుత్వం సమర్థంగా వినియోగించడం లేదని, రెండేళ్లలో కేటాయించిన మొత్తం నిధుల్లో కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేశారని టి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్ర శాసనసభలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అన్ని అంశాలపై సమగ్రంగా చర్చ జరగాలంటే బడ్జెట్ సమావేశాలను మరో వారం రోజులపాటు పొడిగించాలని కూడా డిమాండ్ చేశారు. అసెంబ్లీలోని భారాస ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, వివిధ వర్గాల కోసం కేటాయించిన నిధుల వివరాలను ప్రస్తావించారు. రజక ఫెడరేషన్‌కు రూ.386 కోట్లు కేటాయించినప్పటికీ

(మిగతా 2వ పేజీలో)



## నెలాఖరుకు 1.12 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

### ::: మంత్రి పొంగులేటి

- మార్చి 31 నాటికి 1.12 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి లక్ష్యం
- జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధం చేయనున్న ప్రభుత్వం
- మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- రెండో విడత ఇళ్ల కేటాయింపు త్వరలోనే ప్రారంభం
- నగరాల్లో కొత్త స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- ఎమ్మెల్యేలతో సమీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారం

హైదరాబాద్, మార్చి 26: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా సాగుతోందని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 31 నాటికి 1.12 లక్షల ఇళ్లు పూర్తవుతాయని, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధమవుతాయని ఆయన వెల్లడించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయాన్ని వెల్లడించిన మంత్రి, ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రెండో విడత ఇళ్ల మంజూరు ఏప్రిల్ చివరి లేదా మే మొదటి వారంలో చేపడతామని పేర్కొన్నారు. ప్రజలకు సౌలభ్యం కోసం త్వరలో టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన 2.31 లక్షల రెండు పడక గదుల ఇళ్లలో 1.63 లక్షల ఇళ్లు దాదాపు పూర్తయ్యాయని, పూర్తైన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించామని చెప్పారు. మిగిలిన ఇళ్ల పనులను పూర్తి చేసి 99 రోజుల కార్యక్రమంలో వాటిని అందజేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. నగర శివార్లలో

(మిగతా 2వ పేజీలో)

### డిమాండ్ల యుద్ధం

## అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రం

- అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలకు కొత్త మలుపు
- 15 పాయింట్ల శాంతి ప్రణాళికను తిరస్కరించిన టెహ్రాన్
- అణు, క్షిపణి కార్యక్రమాలే ప్రధాన వివాదాంశం
- ఆంక్షల ఎత్తివేతపై ఇరాన్ కఠిన వైఖరి
- పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో కొనసాగుతున్న చర్చలు
- ఇజ్రాయెల్‌ఇరాన్ దాడులతో ఉద్రిక్త పరిస్థితులు
- గల్ఫ్ దేశాలపై డ్రోన్, క్షిపణి దాడుల భయం
- బాబ్ ఎల్-మండబ్ జలసంధిపై ఇరాన్ హెచ్చరికలు



దుబాయ్, మార్చి 26: పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో శాంతి చర్చలకు ముందుకొచ్చి యుద్ధాన్ని నిలిపివేయడానికి 15 పాయింట్ల ప్రణాళికను ప్రతిపాదించినప్పటికీ, ఇరాన్ దాన్ని తిరస్కరించడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. ఈ ప్రణాళికలో అణ్వాయుధ తయారీ కార్యక్రమాలను పూర్తిగా నిలిపివేయడం, యురేనియం శుద్ధి ఆపడం, హర్మూజ్ జలసంధిని ఎల్లప్పుడూ తెరిచి ఉంచడం వంటి కీలక షరతులు ఉన్నాయి. అలాగే హెజ్‌బొల్లా, హమాస్ వంటి మిత్ర మిలిటెంట్ గ్రూపులకు మద్దతు నిలిపివేయాలని కూడా అమెరికా కోరింది. దీనికి ప్రతిగా ఇరాన్‌పై ఉన్న అన్ని అంతర్జాతీయ ఆంక్షలను ఎత్తివేయడానికి అమెరికా సిద్ధమని తెలిపింది. అయితే ఈ ప్రతిపాదనలను ఇరాన్ పూర్తిగా తిరస్కరించింది. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలను మూసివేయాలని, యుద్ధ నష్టాలకు పరిహారం చెల్లించాలని, తమపై ఉన్న ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని ఇరాన్

(మిగతా 2వ పేజీలో)

# డిమాండ్ల యుద్ధం
# అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రం

ప్రతిపాదించింది. ఈ షరతులు అంగీకరించకపోతే యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంలో రెండు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, సౌదీ యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో మాట్లాడి పరిస్థితులపై చర్చించారు. యుద్ధ విరమణపై చర్చలు కొనసాగుతున్నాయని ట్రంప్ పేర్కొన్నప్పటికీ, ఇరాన్ మాత్రం అలాంటి చర్చలు జరుగడం లేదని ఖండించింది. అమెరికా తనతో తానే చర్చించుకుంటోందని ఎద్దేవా చేసింది. ఇక యుద్ధ రంగంలో పరిస్థితి మాత్రం మరింత ఉద్రిక్తంగా ఉంది. ఇజ్రాయెల్ ఇరాన్‌పై వైమానిక దాడులు కొనసాగిస్తుండగా, ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై ప్రతిదాడులు చేస్తోంది. రాజధాని టెహ్రాన్‌లో బాంబుల మోతలు వినిపించగా, పలు ప్రాంతాల్లో భారీ నష్టం సంభవించింది. సౌదీ అరేబియా వైపు దూసుకొచ్చిన డ్రోన్లను కూల్చివేసినట్లు అక్కడి అధికారులు తెలిపారు. కువైట్‌లో డ్రోన్ దాడి వల్ల చమురు ట్యాంక్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. బహ్రెయిన్‌లో క్షిపణి హెచ్చరిక సైరన్లు మోగాయి. ఇరాక్‌లో జరిగిన దాడుల్లో సైనికులు మృతిచెందారు. ఇదిలా ఉండగా, అమెరికా మరింతమంది సైనికులను పశ్చిమాసియాకు తరలించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే భారీ సంఖ్యలో ఉన్న సైన్యానికి తోడు మరిన్ని మెరైన్ దళాలను పంపించనున్నట్లు సమాచారం. ఇరాన్ మరోవైపు వ్యూహాత్మకంగా కీలకమైన బాబ్ ఎల్ మండబ్ జలసంధిపై కూడా దాడులు చేస్తామని హెచ్చరించింది. ఇది ప్రపంచ ఇంధన రవాణాకు కీలక మార్గం కావడంతో అంతర్జాతీయంగా



ఆందోళన వ్యక్తమవుతోంది. మొత్తానికి, అమెరికాఇరాన్ మధ్య డిమాండ్ల యుద్ధం కొనసాగుతుండగా, శాంతి చర్చలు ముందుకు సాగుతాయా లేదా అన్నది అనిశ్చితంగా మారింది. పశ్చిమాసియాలో యుద్ధం తక్షణం ముగిసే సూచనలు కనిపించడం లేదు.

# ఒప్పందం కోసం ఇరాన్ తాపత్రయం..
# కానీ బయటకు చెప్పేందుకు భయపడుతోంది: ట్రంప్

వాషింగ్టన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని, కానీ ఆ విషయాన్ని బహిరంగంగా అంగీకరించేందుకు వెనకాడుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము తెచ్చిన ఒత్తిడి వల్లే టెహ్రాన్ చర్చలకు వచ్చిందని, అదే సమయంలో ఇరాన్‌పై సైనికంగా తాము పూర్తి ఆధిపత్యం సాధించామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హౌస్ రిపబ్లికన్ డిన్నర్‌లో ట్రంప్ మాట్లాడుతూ... "వారు మాతో చర్చలు జరుపుతున్నారు. ఒప్పందం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ, ఆ విషయాన్ని బయటకు చెప్పడానికి భయపడుతున్నారు. దౌత్య మార్గాన్ని అనుసరిస్తే దేశంలో వ్యతిరేకత వస్తుందని, సొంత ప్రజలే తమను చంపేస్తారని ఇరాన్ నేతలు భయపడుతున్నారు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇటీవల అమెరికా తీసుకున్న చర్యలతో ఇరాన్ సైనిక సామర్థ్యం పూర్తిగా బలహీనపడిందని ట్రంప్ తెలిపారు. "మేం వారి నౌకాదళాన్ని దెబ్బతీశాం, ప్రతీదాన్ని నాశనం చేశాం" అని ఆయన అన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడుల గురించి



ప్రస్తావిస్తూ, "మేం ఆ స్థావరాన్ని పూర్తిగా ధ్వంసం చేశాం" అని పేర్కొన్నారు. తమ దూకుడు విధానం వల్లే ఇరాన్ అణు ఆయుధాన్ని పొందలేకపోయిందని, లేదంటే "రెండు నుంచి నాలుగు వారాల్లోనే ఇరాన్ అణు ఆయుధాన్ని పొంది ఉండేది" అని ట్రంప్ అభిప్రాయపడ్డారు. "మేం రంగంలోకి దిగిన కొన్ని రోజులకే అక్కడ యుద్ధం ముగిసిపోయింది" అని ట్రంప్ తన వ్యూహాన్ని అభివర్ణించారు. "అణు ఆయుధంతో ఉన్న ఇరాన్ ఒక క్యాన్సర్‌లాంటిది. మేం ఆ క్యాన్సర్‌ను తొలగించాల్సి వచ్చింది" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో కుదిరిన అణు ఒప్పందం నుంచి వైదొలగాలన్న తన నిర్ణయాన్ని కూడా ట్రంప్ గట్టిగా సమర్థించుకున్నారు. "నేను ఆ ఒప్పందాన్ని రద్దు చేయకపోయి ఉంటే, మూడేళ్ల క్రితమే ఇరాన్ ఆ ఆయుధాన్ని ఉపయోగించేది" అని అన్నారు. సైనిక ఒత్తిడి గురించి ప్రధానంగా మాట్లాడినప్పటికీ, దౌత్యపరమైన చర్చలు కూడా కొనసాగుతున్నాయని ట్రంప్ సూచనప్రాయంగా తెలిపారు. అయితే, ఈ చర్చల వివరాలు గానీ, ఒప్పంద స్వరూపంపై గానీ ఆయన ఎలాంటి స్పష్టతనివ్వలేదు. ఇరాన్‌ను అణుబాంబు తయారు చేయకుండా నిరోధించడమే తమ ప్రధాన జాతీయ భద్రతా లక్ష్యమని అమెరికా చాలా కాలంగా చెబుతున్న విషయం తెలిసిందే.

# దేశంలో రూ.940 లక్షల కోట్ల బంగారం.. కానీ
# ఆర్థిక వ్యవస్థకు నిరుపయోగం: కేంద్ర మాజీ మంత్రి పీపీ చౌదరి

మన దేశంలోని ఇళ్లు, దేవాలయాల్లో సుమారు 50,000 టన్నుల బంగారం నిరుపయోగంగా మూలుగుతోందని కేంద్ర మాజీ మంత్రి పీపీ చౌదరి వెల్లడించారు. దీని ప్రస్తుత మార్కెట్ విలువ దాదాపు 10 లక్షల కోట్ల డాలర్లు (సుమారు రూ.940 లక్షల కోట్లు) ఉంటుందని అంచనా వేశారు. అసోచాం నిర్వహించిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఇంత భారీ సంపద అందుబాటులో ఉన్నా, దేశ ఆర్థికాభివృద్ధికి దాన్ని ఉపయోగించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా బంగారం ధర ఏటా 30శాతం పెరిగినా, దేశంలో కొనుగోళ్లు ఏమాత్రం తగ్గలేదు. భవిష్యత్తులో ధర మరింత పెరుగుతుందనే నమ్మకంతో ప్రజలు బంగారాన్ని కొని బీరువాల్లో భద్రపరుస్తున్నారు. దీనివల్ల వ్యక్తిగత ఆస్తుల విలువ పెరిగినా, అధిక దిగుమతుల రూపంలో దేశ ఆర్థిక వ్యవస్థపై భారం పడుతోంది. ఈ బంగారాన్ని ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురాగలిగితే దిగుమతులు తగ్గడమే కాకుండా, కరెంట్ ఖాతా లోటు (సీఏడీ) కూడా అదుపులోకి వస్తుందని చౌదరి అభిప్రాయపడ్డారు. ఈ సమస్యకు పరిష్కారంగా ఫిజికల్ బంగారాన్ని ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్‌గా (ఈజీఆర్) మార్చడమే సరైన మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. ఎన్ఎస్ఈ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీరామ్ కృష్ణన్ మాట్లాడుతూ, ఈజీఆర్‌లను స్టాక్ మార్కెట్‌లో షేర్లలా సులభంగా అమ్మి, కొనుక్కోవచ్చని తెలిపారు. అయితే, భౌతిక బంగారాన్ని ఈజీఆర్‌గా మార్చేటప్పుడు 3శాతం జీఎస్టీ చెల్లించాల్సి రావడం ప్రజలకు, ఆలయాలకు భారంగా మారింది. ఈ కారణంగానే ఈ పథకానికి ఆదరణ లభించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ జీఎస్టీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎస్ఈ ఇప్పటికే ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన సమర్పించినట్లు ఆయన వివరించారు.



## కవిత కొత్త పార్టీ.. శ్రీరామనవమి నాడు అధికారిక ప్రకటన!



తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త రాజకీయ శక్తి ఆవిర్భవించడానికి రంగం సిద్ధమైంది. బీఆర్ఎస్ పార్టీకి దూరమైన తర్వాత కొంతకాలంగా ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న కల్వకుంట్ల కవిత, తన కొత్త పార్టీని ప్రకటించేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పవిత్రమైన శ్రీరామనవమి పర్వదినం రోజున, అంటే ఈ నెల 27వ తేదీన తన రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఆ రోజు ఉదయం 8 గంటలకు ఈ ప్రకటన వెలువడుతుందని ఆమె సన్నిహిత వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు కవిత ఇప్పటికే స్పష్టతనిచ్చారు. ఈ పేరుతో పార్టీ నమోదు కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్న ఆమె, ప్రక్రియను వేగవంతం చేయాలని ఢిల్లీ హైకోర్టును కూడా ఆశ్రయించారు. ప్రస్తుతం పార్టీ నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకోవడంతో ఇక అధికారికంగా పార్టీని ప్రకటించాలని కవిత నిర్ణయించుకున్నట్లు సమాచారం. తన మెట్టినిల్లు అయిన సిద్దిపేట నుంచే కవిత తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించే అవకాశాలున్నాయి. పార్టీ జెండా, గుర్తు, సిద్ధాంతాలు, విధివిధానాలను సిద్దిపేట నుంచే ప్రకటించవచ్చని భావిస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని గతంలో ఓ ఇంటర్వ్యూలో కవిత తన మనసులోని మాటను వెల్లడించారు. ఈ నేపథ్యంలో పార్టీ ప్రకటన రోజునే, తాను పోటీ చేయబోయే నియోజకవర్గాన్ని కూడా అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. గాంధీజీ సర్వోదయ సిద్ధాంతం స్ఫూర్తితో 'సామాజిక తెలంగాణ' సాధించడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని కవిత పలుమార్లు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులకు, యువతకు తన పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. ఈ కొత్త పార్టీ ఆవిర్భావంతో తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ఎల్పీజీ పేరుతో అదనపు ఛార్జీ వసూలు చేయొద్దు
## ::: హెటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక



హోటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎల్పీజీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేసింది. గ్యాస్ కొరతను చూపిస్తూ అదనపు సేవల ఛార్జీ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) హెచ్చరించింది. దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీసీపీఏ స్పందించింది. ఎల్పీజీ గ్యాస్ పేరుతో కొన్నిహోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారుల నుంచి అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. హెల్ప్ లైన్ నెంబర్లకు ఫిర్యాదులు వచ్చాయని, మీడియాలో కూడా వార్తలు వచ్చాయని వెల్లడించింది. మెనూలో పేర్కొన్న ధరలను మాత్రమే వసూలు చేయాలని, అదనంగా ఎలాంటి చార్జీలు ఉండకూడదని స్పష్టం చేసింది.

# అవమానాలు భరించలేకే పార్టీని వీడుతున్నా: జీవన్‌రెడ్డి



రెండున్నరేళ్లుగా ఎలాంటి పదవులు ఆశించలేదని పేర్కొన్నారు. కానీ ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ప్రాధాన్యం ఇస్తూ నిజమైన కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గ సమస్యలపై 2024 అక్టోబరులో లేఖ రాసినా స్పందన లేకపోయిందని, ముఖ్య కార్యకర్త హత్య జరిగినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. పురపాలిక ఎన్నికల్లో పార్టీకి సంబంధం లేని వారికి టికెట్లు ఇచ్చారని, నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. నామినేటెడ్ పోస్టుల విషయంలో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన జీవన్‌రెడ్డి, మల్లికార్జున ఖర్గేకు పంపిన రాజీనామా లేఖను కూడా ప్రదర్శించారు. ఆయనతో పాటు పలువురు అనుచరులు కూడా పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పోరాటం కొనసాగిస్తానని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు, కే. చంద్రశేఖర్‌రావులపై పోరాడినట్లు గుర్తుచేస్తూ, ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా అంతకంటే ఎక్కువేమీ కాదన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ప్రాధాన్యం ఇవ్వడం, పార్టీకి సేవ చేసిన వారిని పక్కన పెట్టడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని జీవన్‌రెడ్డి విమర్శించారు.

# హైదరాబాద్‌లో ఇంధనానికి కొరత లేదు

అకస్మాత్తుగా పెరిగిందన్నారు. దీనివల్ల కొన్నిచోట్ల తాత్కాలికంగా 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తున్నాయని, దీనిని కొరతగా భావించవద్దని సూచించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మార్చి 22న 3,024 కిలోలీటర్ల ఇంధనం అమ్ముడవగా, వదంతుల కారణంగా 23న అది 6,400 కిలోలీటర్లకు పెరిగినట్లు వెల్లడించారు. ప్రజల భయాందోళనే ఈ పెరుగుదలకు కారణమని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా బాటిళ్లు, డబ్బాల్లో లూజ్‌గా ఇంధనం విక్రయించే బంకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ప్రచారం చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలోని 240 పెట్రోల్ బంకుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆయిల్ సంస్థలు, పౌర సరఫరాల శాఖతో కలిసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలోని 186 బంకుల్లో ఇంధన సరఫరా సజావుగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజలు అనవసరంగా బంకుల వద్ద రద్దీ పెంచకుండా సహకరించాలని, నిత్యావసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు స్పష్టం చేశారు.

## 'ఇందిరమ్మ' పేరుపై దుమారం.. సభలో తీవ్ర వాగ్వాదం

గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని పేర్కొన్నారు. సంబంధిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, క్షమాపణ చెప్పాలని సూచించారు. దీనికి స్పందించిన రాకేశ్‌రెడ్డి తాను ఎవరి గురించి తప్పుగా మాట్లాడలేదని, కేవలం సారాకు 'ఇందిరమ్మ' పేరు పెట్టవద్దని మాత్రమే సూచించానని తెలిపారు. అయినప్పటికీ అవి తప్పుగా భావిస్తే రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. అనంతరం స్పీకర్ ఆ వ్యాఖ్యలను సభ రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బడ్జెట్ సమావేశాలను మరో వారం పొడిగించాలి: హరీశ్‌రావు

కేవలం రూ.1 కోటి మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. నాయీ బ్రాహ్మణులకు రూ.280 కోట్లు కేటాయించి రూ.30 లక్షలు మాత్రమే వినియోగించారని, మున్నూరు కాపులు, కృష్ణ బలిజ, ఆర్యవైశ్య వర్గాలకు కేటాయించిన నిధుల్లో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. అలాగే బీసీ కార్పొరేషన్‌కు కేటాయించిన రూ.1,370 కోట్లలో రూ.6 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం, ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.2,730 కోట్లు కేటాయించి రూ.52 కోట్లు మాత్రమే వినియోగించడం, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.5,403 కోట్లు కేటాయించి రూ.74 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ లెక్కలు సంక్షేమంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇక శాసనసభలో పద్దులపై జరిగిన చర్చలో కూడా హరీశ్‌రావు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఎసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడు ఇస్తారో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికీ రూ.6 లక్షలు ఇస్తామని చెప్పిన హామీ అమలుపై కూడా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన సందేహాలు వ్యక్తం చేశారు. వాణిజ్య పన్నుల వసూళ్లలో వృద్ధి తగ్గిందని, అమ్మకాల ద్వారా భారీ ఆదాయం వస్తుందని బడ్జెట్‌లో చూపించడం వాస్తవ పరిస్థితులకు విరుద్ధమని అన్నారు. దుకాణాల సంఖ్య పెంచడం ద్వారా ఆదాయం పెంచాలనుకుంటున్నారా లేదా కొత్త విధానాలు తీసుకురానున్నారా అని ప్రశ్నించారు. వ్యవసాయ రంగంపై మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులకు ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని ఆరోపించారు. వ్యవసాయ మంత్రి రుణమాఫీ ఇక చేయబోమని వ్యాఖ్యానించడం రైతులకు అన్యాయం అని విమర్శించారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా భారాస సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని ప్రస్తావిస్తూ, అది తమ పార్టీకి అనుకూలంగానే ఉంటుందని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎంత రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా చివరికి ప్రజల మద్దతుతో మళ్లీ భారాసే అధికారంలోకి వస్తుందని, కే చంద్రశేఖర్ రావు మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని అన్నారు. మొత్తంగా, సంక్షేమ నిధుల వినియోగం, హామీల అమలు, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ హరీశ్‌రావు చేసిన విమర్శలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## నెలాఖరుకు 1.12 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి : మంత్రి పొంగులేటి

నిర్మించిన ఇళ్లకు స్పందన తక్కువగా ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, కేటాయించిన 23,500 మందిలో 12,000 మంది ఇళ్లను స్వీకరించలేదని పేర్కొన్నారు. గడువు ఇచ్చిన తర్వాత కూడా స్పందించని వారికి ఇళ్లను ఇతరులకు కేటాయించే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియపై మాట్లాడుతూ, గ్రామాల్లో ఏర్పాటయ్యే కమిటీలకు సర్పంచ్ అధ్యక్షుడిగా ఉంటారని తెలిపారు. కమిటీ ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను కలెక్టర్ ద్వారా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి పంపించి తుది నిర్ణయం తీసుకుంటారని వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో జరిగిన లోపాలను దృష్టిలో ఉంచుకొని నగరంలోనే 1415 ప్రాంతాలను గుర్తించి అక్కడే ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. ఇదే విధానాన్ని ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ నగరాల్లో కూడా అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సూచన మేరకు ఎమ్మెల్యేలతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఉమ్మడి జిల్లాల వారీగా హైదరాబాద్‌లో సమీక్షలు చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

# ట్రాన్స్‌జెండర్ హక్కులు, గౌరవం, సమానత్వంపై సమగ్ర చర్చ అవసరం

## రాజ్యసభలో ట్రాన్స్‌జెండర్ హక్కులపై ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కీలక ప్రసంగం

### - 2026 సవరణ బిల్లుపై సూచనలు



న్యూఢిల్లీ (వాయిస్ టుడే): ట్రాన్స్‌జెండర్ హక్కులు, గౌరవం, సమానత్వంపై సమగ్ర చర్చ అవసరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బుధవారం రాజ్యసభలో జరిగిన ట్రాన్స్‌జెండర్స్ హక్కులు-2026 సవరణ బిల్లుపై చర్చలో పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం పలు చర్యలు తీసుకున్నారని రవిచంద్ర పేర్కొన్నారు. పింఛన్లు, ఆర్థిక సహాయం, ఆరోగ్య పరిరక్షణ వంటి పథకాలు అమలు చేసి వారి జీవనోపాధి మెరుగుపరిచినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇంకా ఉన్నత విద్య, ఉద్యోగాల్లో అవకాశాల లోపం కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

దేశంలో హిజ్రాలు, కిన్నర్లు వంటి వర్గాలు సంప్రదాయంగా ఉన్నప్పటికీ, ఈ రోజుకీ ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు వివక్ష, నిరాకరణను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో 2019లో వచ్చిన ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ చట్టం మంచి ప్రారంభమని, హక్కుల పరిరక్షణకు దోహదపడిందన్నారు. అయితే, 2026 సవరణ బిల్లులో కొన్ని మార్పులపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ట్రాన్స్‌జెండర్ నిర్వచనాన్ని కుదించడం, ఐడెంటిటీ నిర్ణయంలో ప్రభుత్వ పాత్ర పెరగడం వంటి అంశాలపై సందేహాలు వ్యక్తం చేశారు. గుర్తింపు వ్యక్తిగతమైనదని, దానిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కొత్త బిల్లులో ఐడెంటిటీ సర్టిఫికేట్ కోసం జిల్లా కలెక్టర్ వద్ద దరఖాస్తు చేసి, మెడికల్ బోర్డు సిఫారసు అవసరం అని పేర్కొనడం వ్యక్తిగత స్వేచ్ఛపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే లింగ మార్పు సర్జరీ తర్వాత తప్పనిసరిగా కొత్త సర్టిఫికేట్ తీసుకోవాలన్న నిబంధన, ఆసుపత్రులు సమాచారం ఇవ్వాల్సిన అంశం ప్రైవసీపై ప్రశ్నలు లేవనెత్తుతుందని అన్నారు. అయితే, ట్రాన్స్‌జెండర్లపై జరిగే తీవ్రమైన నేరాలకు కఠిన శిక్షలు విధించడం బిల్లులో ఉన్న సానుకూల అంశమని తెలిపారు. బలవంతంగా లింగ మార్పు, కిడ్నాప్, బానిసలా పని చేయించడం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవడం ప్రభుత్వం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుంటోందని సూచిస్తుందన్నారు. చట్టాలు చేయడం మాత్రమే సరిపోదని, వాటి అమలు బలంగా ఉండాలని, సమాజంలో అవగాహన పెరగాలని ఆయన సూచించారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు విద్య, ఉద్యోగాలు, వైద్య సదుపాయాల్లో సమాన అవకాశాలు కల్పించడం అత్యవసరమని చెప్పారు. ఇది కేవలం ట్రాన్స్‌జెండర్ హక్కుల అంశం మాత్రమే కాకుండా, మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించిన విషయం అని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించే వాతావరణం కల్పించడానికి అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.




## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

నాగారం, మార్చి 25:-(వాయిస్ టుడే)బీ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఎంఎంసి నాగారం డివిజన్ 5వ వార్డు రాంపల్లి డబల్ బెడ్ రూమ్ కి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణాన్ని రూపాయలు 70 లక్షలతో నిర్మిస్తున్న నూతన బిటి రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నాగారం డివిజన్ లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాంటెస్టెంట్ కార్పొరేటర్ గడ్డం యాదగిరి గౌడ్, వెంకట్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్వాసితులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరి కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ లో సుర్వి హాస్పిటల్ ప్రారంభం

నాగారం, మార్చి25:-(వాయిస్ టుడే) మల్కాజిగిరి కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ చౌదరిగూడాలో నూతనంగా ఏర్పాటు చేసిన సుర్వి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం చాలా ముఖ్యమని, ఈ ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. ఇలాంటి ఆసుపత్రులు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథిని శాలువాతో సన్మానించారు. కాగ స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



నాగారం, మార్చి 25:-(వాయిస్ టుడే): పేదల ఆరోగ్యం మెరుగుపరచడానికి బస్తీ దవాఖానాలు అందుబాటులోకి తేవాలని ఉద్దేశంతో మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇటీవల ఎమ్మెల్యే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ లావణ్య కు ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్ టాప్ కాలనీలో పేదల కోసం నిర్మించిన బస్తి దవాఖాన భవనాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ తో కలిసి ఆమె పరిశీలించడం జరిగింది. త్వరలో బస్తీ దవఖానాలను అందుబాటులోకి తీసుకొచ్చి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపడతామని డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు బైరు అనిల్, మర్రి శ్రీనివాస్, వెంకటేష్, అశోక్, హిల్ టాప్ కాలనీ బస్తివాసులు పాల్గొన్నారు.



## క్యాసారం బ్రహ్మారాంబిక మల్లికార్జున స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన లో పాల్గొన్న గడీల శ్రీకాంత్ గౌడ్

పటాన్ చెరు : పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లన్న ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న పటాన్ చేరు మండల ఇంచార్జ్ మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ మరియు బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి గారు,మాజీ వార్డు సభ్యులు జోగు ధన్ రాజ్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బచ్చుగూడెం ప్రభాకర్ ,సయాబు శ్రీనివాస్ ,ప్రభాకర్ యాదవ్ ,సయాబుఅనంతయ్య ,గ్రామ యువకులు బాల్ రాజ్ యాదవ్,నవీన్,కమలాకర్,వంశీ,మహేష్ యాదవ్,నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

### నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే మా లక్ష్యం

### లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, (వాయిస్ టుడే న్యూస్): పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లకడారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలతో పాటు.. గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయని.. ఇందుకు అనుగుణంగా ఇళ్ల కేటాయింపును పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాంకేతిక నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలి

హైదరాబాద్ మార్చి 25: సమాజంలో వస్తున్న మార్పులకనుగుణంగా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలని ప్రొఫెసర్ ఇ.ఎం.సునీత అన్నారు. నారాయణగూడ లోని బిజెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాటనీ విభాగం, రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాలతో కలిసి 'మైటోసిస్ -క్రియాశీల క్రోమోజోమ్ కదలికల పరిశీలన' అనే అంశంపై ఒక రోజు వర్క్ షాప్ ను నిర్వహించారు. కణ పునరుత్పత్తి యొక్క నిర్మాణాత్మక మరియు క్రియాత్మక అంశాలను అర్థం చేసుకోవడానికి ఈ వర్క్ షాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. కణ విభజనను సూక్ష్మదర్శినితో ఆచరణాత్మకంగా పరిశీలించడంపై దృష్టి పెట్టాలని చించారు. సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, కణ చక్రంపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. మైటోటిక్ కార్యకలాపాల పరిమాణీకరణ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కెప్టెన్ ఎం. విజయ్కుమార్, కన్వీనర్ ప్రొఫెసర్ ఇ.ఎం.సునీత, రిసోర్స్పర్సన్ డాక్టర్ పి.నందాదేవి, బి.రవి, రమ్యశ్రీ, వైష్ణవి, కళ్యాణి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

### సికింద్రాబాద్ జోన్ డీసీసీ రక్షితమూర్తి ఐపిఎస్

హైదరాబాద్, మార్చి 25: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి ఐపిఎస్ అన్నారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా సెంట్రల్ పీస్ కమిటీ ఆధ్వర్యంలో అంబర్ పేట ఏకె ఫంక్షన్ ప్లాజాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలకు భారీ బందో బస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ పీస్ కమిటీ అధ్యక్షుడు ఎస్. నారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్, ఆడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్ కుమార్, వారసిగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి, మహంకాళి ఏసీపీ సిహెచ్ శ్రీదర్, జి.జగన్, రాకేష్ అగర్వాల్, సయ్యద్ ఫరీదుద్దీన్ యునస్, అబ్దుల్ ఖాదర్, సయ్యద్ ఖలీద్ షా, ఎల్. శ్రీలత, బసంత్ కౌర్, మున్నానాయక్, చంద్రశేఖర్, ఆరాఫత్, జలందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## రిజర్వేషన్ల కోటాను సవరించాలి

### టీజీ సెట్ మెంబెర్ సెక్రటరీని కలిసిన బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామిగౌడ్

హైదరాబాద్, మార్చి 25: ఇటీవల ప్రకటించిన టీజీ సెట్ 2025 ఫలితాల రిజర్వేషన్ల కోటా ను సవరించాలని కోరుతూ టీజీ సెట్ మెంబెర్ సెక్రటరీ శ్రీనివాస్ ను బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెప ల్లి స్వామి గౌడ్ కలిశారు. అనంత రం స్వామి గౌడ్ మాట్లాడుతూ టీజీ సెట్ 2025 ఫలితాలు రా జ్యాంగ రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధమాని వివరించారు. అందువల్ల తక్షణమే ఈ ఫలితాలను సవరించి తిరిగి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల చట్టం ప్రకారము ఒక కోర్సులో 100 సీట్లు ఉన్నాయి అనుకుంటే ఉన్న 100 సీట్లకు భంగం కాకుండ సూపర్ న్యూమరీ కోటా కింద 10 శాతం రిజర్వేషన్ల ను కల్పించవచ్చునని చట్టం చెబుతుంది అన్నారు. కానీ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన టిజి సెట్ 2025 ఈడబ్ల్యూఎస్ రిజర్వే షన్ అనేది జనరల్ కోట 46 నుండి 36 తగ్గించడం వల్లన నేరుగా 249 సీట్లు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, మరియు ఓసి విద్యార్థులు కోల్పో యారని ఆవేదన వ్యక్తం చేశారు.

దీని వల్ల అన్ని సామాజిక వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది, కావున ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అనేది 100:10 సూపర్ న్యూమరి పద్ధతిలో కల్పించాలన్నారు. ఉస్మా నియా యూనివ ర్సిటీచే, సవరించ బడిన సీట్ మ్యాట్రిక్స్ ప్రకారం పీజీ మరియు పీహెచ్డీ సీట్లను 100:10 కేటాయిం చినారు. ఇదే పద్ధతిలో టీజీ సెట్ 2025 ఫలితాలను రా జ్యాంగ రిజర్వేషన్ల స్ఫూర్తిని కాపా డి సవరించి కొత్త ఫలితాలను త్వరితగతిన ప్రకటించాలని టీజీ సెట్ మెంబెర్ సెక్రటరీ శ్రీనివాస్ ను బొల్లెపల్లి స్వామి గౌడ్ కోరారు. ఈ కార్య క్రమంలో వట్టికుట్టి ప్రవీణ్, రఘు, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 27న జేపల్లిలో సీతారాముల కల్యాణోత్సవం



హైదరాబాద్, మార్చి 25: చారకొండ మండలం జేపల్లి గ్రామంలో శ్రీఆంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ గునుగంటి మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీ శుక్రవారం ఉదయం12 గంటలకు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం, అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. సీతారాముల వారి కళ్యాణం, అన్న ప్రసాద వితరణ, కానుకలు అందించాలనే భక్తులు ఫోన్ నెం: 9347233733లో సంప్రదించాలని ఆయన కోరారు. సీతారాముల కల్యాణో త్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పాలకుల వివక్షకు వ్యతిరేకంగా
# కదంతొక్కిన కలం కార్మికులు



## చిట్కుల్‌లో శాస్త్రోక్తంగా శ్రీ సీత రామ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**ముగిసిన ద్విదినాత్మక ప్రతిష్ఠాపన క్రతువులు..**

**భక్తులకు దర్శనం ఇచ్చిన సీతా రాములు..**

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు, కాలనీ వాసులు, భక్తులు..**

పటాన్ చెరు : ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సొంత నిధులతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో నిర్మించిన శ్రీ హనుమ సమేత సీతా రామ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కన్నులపండువగా ముగిసింది. గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా, బుధవారం తెల్లవారుజాము నుండే వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9:43 గంటలకు మృగశిర నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తాన స్వామి వారి యంత్ర స్థాపన, బింబ స్థాపన, శిఖర స్థాపన ఘట్టాలను అత్యంత వైభవంగా పూర్తి చేశారు. అనంతరం మూర్తులకు ప్రాణ ప్రతిష్ఠ గావించి, నేత్రోన్మీలనము నిర్వహించారు. ఆలయ నిర్మాణంతో పాటు కాలనీలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు నీలం మధు ముదిరాజ్ తీసుకున్న ఈ చొరవను కాలనీ వాసులు కొనియాడుతున్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం మూర్తులకు ప్రత్యేక కళా కుంభాభిషేకము, శ్రీ సీతారామ స్వామి దేవతా అర్చనలు నిర్వహించారు. మహానివేదన, మంగళ నీరాజనాల అనంతరం భక్తులకు రక్షాధారణ, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా రామనామ స్మరణతో చిట్కుల్ పుర వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, భక్తులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

**క్యాసారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి 15 లక్షల రూపాయల భారీ విరాళం..**

**జయ జయ ధ్వనాల మధ్య విగ్రహ ప్రతిష్టాపన**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు : పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరో మారు తన దైవభక్తిని చాటుకున్నారు. నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందిస్తూ సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు. చర్చిల నిర్మాణానికి సొంత నిధులు కేటాయిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మాణానికి 15 లక్షల రూపాయల సొంత నిధులు అందించి తన భక్తి భావాన్ని చాటుకున్నారు.. బుధవారం నిర్వహించిన స్వామివార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథరెడ్డి, కృష్ణ యాదవ్, ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అఖిలభారత రెడ్ల సంక్షేమ సంఘం సమావేశం - కీలక నిర్ణయాలు

కుత్బుల్లాపూర్ మార్చ్ 25(వాయిస్ టుడే): అఖిలభారత రెడ్ల సంక్షేమ సంఘం తెలంగాణ రీజియన్‌కు సంబంధించిన ముఖ్య సమావేశం ప్రస్తుత ప్రధాన కార్యదర్శి తోడేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని పిండి పుల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 29న తిరుపతిలో జరగనున్న కార్యవర్గ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రీజియన్ తరపున పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కోశాధికారిగా సామ మోహన్ రెడ్డిని, సహ అధ్యక్షునిగా కొత్త కాపు శ్రీనివాస్ రెడ్డిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోడేటి నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు జంగం శ్రీనివాస్ రెడ్డి, అలియాబాద్ రెడ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నానవాలా రామ్ రెడ్డి, కమిటీ సభ్యులు రామిడి రామ్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ రెడ్ల సంఘం అధ్యక్షుడు భుజంగ రెడ్డి, సింగిరెడ్డి బూసి రెడ్డి, జంగం అర్జున్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, జిట్టా సురేందర్ రెడ్డి, బొబ్బిలి దామోదర్ రెడ్డి, పొన్నాల గోపాల్ రెడ్డి, దొంతుల సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బద్దం సమరసింహారెడ్డి దాతలు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశాన్ని ప్రధాన కార్యదర్శి తోడేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

**ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి**

**జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్**

**- విజయవంతంగా ఛలో హైదరాబాద్**

**- వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన**

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**



కుత్బుల్లాపూర్ మార్చి 25 (వాయిస్ టుడే): జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్, కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో- కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.




## భూబకాసురుల గుట్టురట్టు!

**ఖైదీలైన ఖాకీ అధికారి మరో ఎనిమిది మందిలి**

**నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు.. కీసర పోలీసుల చాకచక్యం**

నాగారం, మార్చి 25:-( వాయిస్ టుడే) అమాయకుల భూములపై కన్నేసి నకిలీ పత్రాలతో కాజేయాలని చూసిన భారీ భూకబ్జా ముఠాను కీసర పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఈ ముఠాలో ఒక ఏఎస్ఐ స్థాయి పోలీసు అధికారి కూడా ఉండటం గమనార్హం. మరణ ధృవీకరణ పత్రాల నుంచి కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ల వరకు అన్నింటినీ ఫోర్జరీ చేస్తూ యజమానులకు తెలియకుండానే ఆస్తులను రిజిస్ట్రేషన్ చేస్తున్న ఇద్దరు ప్రధాన నిందితులతో సహా పలువురిని పోలీసులు కటకటాల్లోకి నెట్టారు.

**అసలేం జరిగిందంటే**

పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 16, 17 తేదీల్లో కేశబోయిన రమాదేవి, మదాను మాధురి అనే మహిళలు తమ భూములను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫోర్జరీ పత్రాలతో ఇతరులకు బదలాయించారని కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు. ?అక్రమ మార్గం ఇలా ఈ ముఠా ప్రధానంగా ఖాళీగా ఉన్న ప్లాట్లను, యజమానులు అందుబాటులో లేని భూములను లక్ష్యంగా చేసుకుంటుంది. మొదట అసలు యజమానుల వివరాలు సేకరించి, వారు చనిపోయినట్లు నకిలీ 'డెత్ సర్టిఫికేట్లు' సృష్టిస్తారు. ఆపై నకిలీ వారసులను పుట్టించి, గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్లు, సేల్ డీడ్ల ద్వారా భూములను తమ అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయిస్తారు. రెండు వేర్వేరు కేసుల్లో క్రైమ్ నెంబర్లు 241/2026, 248/2026) పోలీసులు నిందితులను గుర్తించారు. మొదటి కేసులో కనకాటి లింగయ్య గౌడ్ (ఏఎస్ఐ), ప్రవీణ్ రెడ్డి, మోడెమ్ సంపత్, కాంబ్లే దీపలను అరెస్ట్ చేయగా రెండో కేసులో ఉప్పల వేణు, దొనపాటి వెంకట్ రెడ్డి, గుండిగ జ్యోతి, మదాను ఇన్నయ్యలను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి ఫోర్జరీ చేసిన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ?

**జాగ్రత్త వహించాలని....డిసిపి.**

"భూముల కొనుగోలు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే లావాదేవీలు జరపాలి అని మల్కాజిగిరి డిసిపి శ్రీధర్ సూచించారు. కేసును త్వరితగతిన ఛేదించిన జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి, కీసర సీఐ ఆంజనేయులు, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి బృందాన్ని ఆయన అభినందించారు. నిందితులను రిమాండ్‌కు తరలించామని, పరారీలో ఉన్న మిగిలిన వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## యూనిక్ మోడల్ స్కూల్ వారి వార్షిక వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ




కుత్బుల్లాపూర్, మార్చ్ 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ డివిజన్ లో సాయంత్రం యూనిక్ మోడల్ స్కూల్ వారి వార్షిక వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భవిష్యత్తుకు బాటలు వేయగలిగే విద్యను అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, వార్డు ప్రెసిడెంట్ నర్సింగ్ గౌడ్, నాయకులు భిక్షపతి మరియు తల్లితండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణం మరియు శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్‌నగర్)లో శ్రీరామనవమి సందర్భంగా నియోజకవర్గంలోని రామాలయాలు మరియు హనుమాన్ ఆలయాలలో నిర్వహించే సీతారాముల కళ్యాణం మరియు శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రికలను పలు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బౌరంపేటలో కన్నుల పండుగా 24 గంటల హరే రామ నామ స్మరణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 25(వాయిస్ టుడే): జై శ్రీ రామ్ హరే రామ నామస్మరణతో బౌరంపేట ప్రాంతం మారుమోగింది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేటలో భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా 24 గంటల పాటు హరే రామ హరే కృష్ణ రామ రామ హరే హరే నామస్మరణతో భజన కార్యక్రమం చేపట్టారు. బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఈ భజనకార్యక్రమం భక్తిశ్రద్ధలతో శ్రీరామ నామస్మరణలతో గురువారం ఉదయం 8 గంటల వరకు నిర్విరామంగా మార్మోగానుంది. ఈ భజన కార్యక్రమంలో డోలు వాయిద్యాలతో భక్తి పారవశంతో శ్రీరామ భక్తులు భజన చేస్తూ తమ భక్తుని చాటుకున్నారు.

# ఘనంగా ప్రతాపరుద్ర దేవుడి జయంతి వేడుకలు

## విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

## పాల్గొన్న యువతీ యువకులు, ప్రజాప్రతినిధులు



హనుమకొండ,వాయిస్ టుడే: హనుమకొండ జిల్లాలోని చారిత్రక కట్టడం అయిన రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయ ప్రాంగణంలో కాకతీయ సామ్రాజ్య మహారాజు ప్రతాపరుద్ర దేవుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు,యువతీ యువకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి అనంతరం ప్రతాపరుద్రుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన వీరత్వం,పరాక్రమం, పరిపాలనా దక్షతను స్మరించుకుంటూ పలువురు నాయకులు ప్రసంగించారు. కాకతీయుల సువర్ణ యుగాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతాపరుద్రుడి చరిత్ర ప్రతి తెలుగు వాడికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణురెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ఘనకీర్తి పొందిన ప్రతాపరుద్రుడి చరిత్రను వెలుగులోకి తీసుకువచ్చి రానున్న తరాలకు ఆదర్శంగా నిలిచేలా ఈ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి డివిజన్‌లో ఇటువంటి ఉత్సవాలు నిర్వహించి ప్రజలకు తమ వారసత్వ సంపదపై అవగాహన కల్పించాలని ఆకాంక్షించారు.

విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కాకతీయులు గొలుసుకట్టు చెరువులు నిర్మించి శతాబ్దాల క్రితమే రైతులకు సాగునీరు,త్రాగునీరు అందేలా అనేక జలాశయాలు నిర్మించారని తెలిపారు. ఆధ్యాత్మికత కోసం దేవాలయాలను నిర్మించి ప్రజలు ప్రశాంతంగా జీవించే విధంగా సమాజాన్ని తీర్చిదిద్దారని అన్నారు. వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ క్రీ.శ. 1296 నుండి 1326 వరకు ప్రతాపరుద్రుడు కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించాడని తెలిపారు. ఆయన గొప్ప వీరుడు,పండితుడు,దయాదాక్షిణ్యాలు కలిగిన రాజుగా చరిత్రలో నిలిచాడన్నారు. ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఆధీనంలోని మాలికాఫూర్ సేనపై వీరోచితంగా పోరాడి విజయం సాధించినట్లు వివరించారు. కాకతీయుల కాలంలో సాహిత్యం,వాస్తు,శిల్పకళ,సంగీతం,నృత్యం వంటి రంగాలు విస్తృతంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. వరంగల్ కోట,రామప్ప ఆలయం,వేయి స్తంభాల దేవాలయం వంటి అద్భుత నిర్మాణాలు ఆ కాలపు వైభవాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు. సుమారు 500 మంది యువతీ యువకులకు కాకతీయ చరిత్రపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బుద్ధి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోటా వెంకటేశ్వర్లు,పోతుల శ్రీమాన్, సురేందర్, రజాలీ, జక్కుల రవీందర్ యాదవ్,తాడిశెట్టి విద్యాసాగర్, తోట పవన్,కుమార్ యాదవ్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, సోమయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఈలో రావి దీప్తికి పీహెచ్.డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని రావి దీప్తి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వాహనాల ఇంటర్నెట్ లోకి తెలివిగా చొరబడటాన్ని గుర్తించే వ్యవస్థ (స్మార్ట్ ఇంట్రూషన్ డిటెక్షన్ సిస్టమ్) కోసం సమర్థవంతమైన అభ్యాస-ఆధారిత విధానం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సీఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.హిమబిందు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ దీప్తి పరిశోధన, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంటర్నెట్ ఆఫ్ వెహికల్స్ (ఐవోవీ) పర్యావరణ వ్యవస్థలో చొరబాటు గుర్తింపు విధానాలను బలోపేతం చేయడానికి రూపొందించిన వినూత్న అభ్యాస-ఆధారిత ఫ్రేమ్ వర్కును అందిస్తుందని తెలిపారు. సైబర్ బెదిరింపులను గుర్తించడానికి, నిరోధించడానికి అధునాతన మెషిన్ లెర్నింగ్ పద్ధతులను అన్వయించడం ద్వారా అనుసంధానించిన వాహన నెట్ వర్కుల భద్రత, విశ్వసనీయత, సామర్థ్యాన్ని పెంచడం ఈ అధ్యయనం లక్ష్యమన్నారు. స్మార్ట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టమ్ లలో సైబర్ సెక్యూరిటీ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ఈ పరిశోధన ప్రముఖంగా ప్రస్తావిస్తోందని తెలిపారు. సురక్షితమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే తెలివైన చలనశీల మౌలిక సదుపాయాలు (మొబిలిటీ ఇన్ ఫ్రాస్టక్చర్లను) నిర్మించడంపై విలువైన అవగాహనను కల్పిస్తుందన్నారు. డాక్టర్ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరిశోధనలో, వృత్తిపరంగా ఆమె మరిన్ని విజయాలను సాధించాలని వారు అభిలషించారు.



## అంగన్వాడీ భవన నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలి

తొర్రూరు, మార్చి 25 వాయిస్ టుడే : తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో అంగన్వాడి కేంద్రం నిర్వహణకు శాశ్వత అంగన్వాడి భవన నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలని పదవవార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈమేరకు బుధవారం తొర్రూరు మున్సిపాలిటీ లో కలెక్టర్ స్నేహశబరీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముద్దసాని సురేష్ మాట్లాడుతూ 10వ వార్డులో అంగన్వాడి భవనం లేక కిరాయి భవనంలో సరైన సౌకర్యాలు లేవన్నారు. చిన్నారులు,గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా రోజులగా సొంత భవనం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. భవన నిర్మాణానికి స్థలం లేక భవన నిర్మాణం జరగడం లేదన్నారు. స్పందించి అంగన్వాడి భవన నిర్మాణానికి స్థల సేకరణ చేసి నిధులు కేటాయించి నిధులు మంజూరు చేయించి భవనం నిర్మించాలని కోరారు. కలెక్టర్ స్పందించి త్వరలోనే స్థల సేకరణ చేసి నిధులు మంజూరు చేసి అంగన్వాడి భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.




## గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మెగా బడ్జెట్

### రూ.1040.58 కోట్ల అంచనాలతో బల్దియా బడ్జెట్

### 2026-27 బడ్జెట్ ఆమోదించిన కౌన్సిల్



హనుమకొండ (వాయిస్ టుడే) : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మెగా బడ్జెట్ బుధవారం ప్రవేశపెట్టింది. వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2026-27 సంవత్సరానికి 1040 కోట్ల 58 లక్షల 75 వేల రూపాయల అంచనాలతో మునిసిపల్ కమీషనర్ చాహత్ బాజ్ పాయి సమక్షంలో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన పాలక వర్గం ఆమోదించింది. బల్దియా అకౌంట్స్ అధికారి శివ లింగం బడ్జెట్ అంచనాలను వెల్లడించగా మెజారిటీ సభ్యులు అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది. రూ.1040 కోట్ల 58 లక్షల 75 వేల అంచనాలతో బడ్జెట్ రూపొందించారు. ఇందులో రూ.349 కోట్ల 19 లక్షలు సాధారణ పన్నుల ద్వారా,685 కోట్ల 20 లక్షల రూపాయలు వివిధ గ్రాంట్ల ద్వారా,620 కోట్ల రూపాయల డిపాజిట్లు మరియు అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మునిసిపల్ కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సమావేశాల్లో డిప్యూటి మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్,కార్పొరేటర్లు,బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడిగా కందికొండ మోహన్

### - ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ మనోజ్ కుమార్ ఏకగ్రీవం



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 25 : హిందూ బంధువులందరినీ ఏకం చేస్తూ రంగశాయిపేట మహంకాళీ దేవాలయ ప్రాంగణంలో ఏప్రిల్ నెలలో నిర్వహించే హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయటం కొసం ఏర్పాటు చేసిన రంగశాయిపేట, శంభునిపేట బస్తీ ప్రాంతాల హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడిగా కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ మనోజ్ కుమార్లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం రంగశాయిపేట మహంకాళీ ప్రాంగణం వద్దగల కమ్యూనిటీ భవనంలో శంభునిపేట, రంగశాయిపేట ప్రాంతాల్లోని పలు కాలనీల వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్ష కార్యదర్శులుగా కందికొండ మోహన్, శ్రీరామ్ మనోజ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కందికొండ మెహన్ మాట్లాడుతూ.. ఈ హిందూ సమ్మేళనం అనేది హిందూ సమాజ ఐక్యత, సనాతన ధర్మ పరిరక్షణ, మరియు ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడే ఒక ముఖ్యమైన సామాజిక-ధార్మిక కార్యక్రమమని, హిందువులను ఏక తాటిపైకి తీసుకురావడానికి, ప్రత్యేకించి యువతలో సాంస్కృతిక జాగృతిని కలిగించడానికి ఈ సమ్మేళనాలను ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. హిందూ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు వివిధ వర్గాల హిందువులను కులమత భేదాలు లేకుండా ఐక్యం చేయడం, సనాతన ధర్మం, ఆధ్యాత్మిక విలువలు మరియు సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించడం, హైందవ సమాజాన్ని జాగృతం చేయడం మరియు సామాజిక బలహీనతలను అధిగమించడమే అని తెలిపారు. ఈ సమ్మేళనంలో యజ్ఞాలు, భజన సంకీర్తనలు, మరియు ఆధ్యాత్మిక ప్రవచనాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ సమ్మేళనాలు హిందూ సమాజంలో ఆత్మవిశ్వాసాన్ని మరియు ధర్మం పట్ల నిబద్ధతను పెంపొందించే వేదికలుగా పనిచేస్తాయని తెలిపారు హిందూ సమ్మేళన కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు, ప్రవచనకర్తలు హాజరుకానున్నట్లు, ఈ హిందూ సమ్మేళన కార్యక్రమంలో రంగశాయిపేట, శంభునిపేట ప్రాంతాల హిందూ ప్రజలు పాల్గొని కార్యక్రమ్మన్ని విజయవంతం చేయవలసిందిగా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, శ్రీ రామ్ మనోజ్ కుమార్ కోరారు. ఏప్రిల్ మాసంలో నిర్వహించే ఈ కార్యక్రమ తేదీనీ, సమయాన్ని, హాజరయ్యే ప్రముఖుల వివరాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంభునిపేట రంగశాయిపేట ప్రాంతాల హిందువులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఇందిరా గాంధీపై వ్యాఖ్యలు... రాజకీయంగా ఉద్రిక్తత!

### – కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి



కూకట్ పల్లి; మార్చి 25(వాయిస్ టుడే): భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీపై బుధవారం అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే పాడి రాకేష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లోనే కాకుండా ప్రజల్లో కూడా ఆగ్రహాన్ని రేపుతున్నాయి. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ "ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని నోటికి వచ్చినట్లు మాట్లాడటం తగదు. దేశానికి సేవ చేసిన గొప్ప నాయకులను అవమానించడం అసహ్యకరం. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కఠినంగా ఎదిరిస్తారు" అని హెచ్చరించారు. ఈ సందర్భంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ "వాజ్‌పేయి ఇందిరా గాంధీని 'ఉక్కు మహిళ'గా ప్రశంసించారు. దేశ రక్షణ కోసం ఆమె తీసుకున్న కీలక నిర్ణయాలు, యుద్ధాలలో చూపిన ధైర్యం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. అలాంటి మహానేతపై విమర్శలు చేయడం తగదు" అని తెలిపారు. అలాగే, "మేము లాల్ కృష్ణ అద్వానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి, వెంకయ్య నాయుడు వంటి పెద్దలను గౌరవిస్తాం. రాజకీయ భేదాలు ఉన్నా, సంస్కారం, పరస్పర గౌరవం ఉండాలని నాగిరెడ్డి పేర్కొన్నారు. ఇకపై ఇటువంటి అసెంబ్లీ ప్రవర్తనను ప్రజలు సహించరని, వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అలాగే సంబంధిత పార్టీ తమ ఎమ్మెల్యే ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెద్దలను గౌరవించే, విలువలను కాపాడే నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, రాజకీయాల్లో సంస్కారం పెంపొందించాల్సిన అవసరం ఉందని ప్రజలను నాగిరెడ్డి కోరారు.



## గాంధీ ఆసుపత్రి సమీపంలో 500 మందికి అన్నదానం

### -- కింగ్‌డమ్ ఆఫ్ క్రిస్ట్ మినిస్ట్రీస్ సేవా కార్యక్రమం

కుత్బుల్లాపూర్ : మార్చి 25(వాయిస్ టుడే) : కింగ్‌డమ్ ఆఫ్ క్రిస్ట్ మినిస్ట్రీస్ ఎన్జీవో సొసైటీ ఆధ్వర్యంలో గాంధీ హాస్పిటల్ సమీపంలో సుమారు 500 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సొసైటీ ప్రెసిడెంట్ బిషప్ క్రీస్తు రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ క్రీస్తు రాజు మాట్లాడుతూ, బీదలకు సేవ చేయడం తమ సొసైటీకి ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఏ అవసరం ఉన్నా పేద ప్రజలు తమ సొసైటీని సంప్రదిస్తే సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సహాయం కోసం 9704090069 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ట్రెజరర్ శకుంతల, సభ్యులు ఎస్తేర్ రాణి, ఆంథోనీ, డేవిడ్, ప్రభాకర్, సువర్ణ, లక్ష్మీ, భాస్కర్, రాజ్యలక్ష్మి, పద్మా, స్వర్ణ, కుమార్, వీరయ్య, ఖషమ శంకర్, శ్రీనాథ్, సుధీర్ వర్మ, ప్రకాశ్ వర్మ, మేరీ, సుభాషిణి, సబిత, జీవన్ డానీ, ప్రవీణ్, మహిపాల్ రెడ్డి, రిషిత్ వర్మ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## రాజన్న టీమ్ ఫిర్యాదుతో హుటాహుటిన సమస్యలకు పరిష్కారం చూపిన డీసీ చాముండేశ్వరి

కూకట్‌పల్లి,మార్చి 25(వాయిస్ టుడే) : ఎల్లమ్మబండ ప్రాంతంలోని భారతి విద్యాలయ స్కూల్ వద్ద ఉన్న కమ్యూనిటీ హాల్ కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి, వారి సొంత రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని, అలాగే యూపీహెచ్సి సెంటర్ వద్ద పేరుకుపోయిన మట్టి కారణంగా పేషెంట్లు మరియు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవి ఆల్విన్ కాలనీ సర్కిల్ డీసీ చాముండేశ్వరి గారికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన డీసీ చాముండేశ్వరి వెంటనే చర్యలు చేపట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. దాంతో కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న రాజకీయ ఫ్లెక్సీలను తొలగించడం జరిగింది. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఖూఎజ సెంటర్ వద్ద పేరుకుపోయి ఉన్న మట్టిని కూడా వెంటనే తొలగించడం జరిగింది. ప్రజావాణిలో కంప్లైంట్ ఇచ్చిన వెంటనే స్పందించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించినందుకు స్థానికులు డీసీ చాముండేశ్వరి పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కమ్యూనిటీ హాల్ ఎల్లమ్మబండలోని అన్ని కాలనీల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో అన్ని కాలనీల సభ్యులు డీసీ చాముండేశ్వరి గారికి మరియు రాజన్న టీమ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డిప్యూటీ తాహసిల్దార్‌గా గర్రెపల్లి శంకర్



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మార్చి-25 వాయిస్ టుడే : సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్‌గా గర్రెపల్లి శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనను కాల్వ శ్రీరాంపూర్ నుండి సుల్తానాబాద్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. గతంలో ఇక్కడ డిప్యూటీ తాహసిల్దార్‌గా విధులు నిర్వహించిన అన్నపురెడ్డి రాకేష్ బదిలీపై వెళ్లడంతో ఆ స్థానము ఖాళీగా ఉండగా, ప్రభుత్వం గర్రెపల్లి శంకర్‌ను నియమించింది.ఈ సందర్భంగా గర్రెపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు సకాలంలో చేరేలా కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది వినయ్, రాజేందర్, సుకుమార్, వినోద్, సమ్మయ్య తదితరులు శంకర్‌ను శుభాకాంక్షలు తెలియజేశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
గురువారం 26 మార్చి 2026



# మాతృత్వం ఒక వరం.. చట్టబద్ధమైన దత్తతే శ్రేయస్కరం

**అక్రమ దత్తత చట్టవిరుద్ధం**

**హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

హనుమకొండ,వాయిస్ టుడే: మాతృత్వం ఒక వరమని.. దానికి చట్టబద్ధమైన దత్తత మార్గమే శ్రేయస్కరమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.

బుధవారం కంచరకుంటలోని మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రత్యేక దత్తత విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం ఎంపికైన శిశువును హనుమకొండ జిల్లా వడ్డేపల్లికి చెందిన దంపతులకు దత్తతగా అప్పగించారు. ఆ దంపతులు నాలుగు సంవత్సరాల క్రితం దరఖాస్తు చేసుకున్నట్లు,సీనియారిటీ ఆధారంగా నాలుగు నెలల శిశువును దత్తతగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్రమ దత్తత చట్టవిరుద్ధమని..అలాంటి చర్యలకు పాల్పడకూడదని సూచించారు. ప్రతి దత్తత కూడా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనలకు అనుగుణంగా జరగాలని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం.విశ్వజ మాట్లాడుతూ ప్రత్యేక దత్తత విభాగం ద్వారా 2007 సంవత్సరం నుండి ఇప్పటివరకు దేశీయ దత్తత కింద 220 మంది పిల్లలను విదేశీ దత్తత కింద అమెరికా,మాల్టా,ఇటలీ,దుబాయి వంటి దేశాలకు 12 మంది పిల్లలను దత్తతగా ఇవ్వడం జరిగినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ శిశు గృహంలో ఉన్న పిల్లలతో ముచ్చటించి దత్తతకు అందజేయబడిన శిశువును ఎత్తుకొని ఆప్యాయంగా పలకరించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్,ఇంచార్జి జిల్లా శిశు పరిరక్షణ అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్,ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.మౌనిక,శిశు గృహ ఇన్‌చార్జి మేనేజర్ అనుముల మాధవి,సోషల్ వర్కర్ సంగి చైతన్య,నర్సు పుల్ల మౌనిక మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతిష్టాత్మకంగా పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలు

**పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి**

హనుమకొండ,వాయిస్ టుడే: వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలను ఈ నెల 29న ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి.శ్రీనివాస్ రావు తెలిపారు. బుధవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ1955 సంవత్సరం నుంచి ప్రస్తుత విద్యార్థుల వరకు 70 సంవత్సరాల కాలానికి చెందిన పూర్వ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆత్మీయ సమ్మేళనంగా ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకలు పూర్వ విద్యార్థులందరికీ చిరస్మరణీయంగా నిలిచే విధంగా కన్నుల పండుగలా జరగనున్నాయని తెలిపారు. కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు దేశ విదేశాలలో వివిధ ఉన్నత స్థానాల్లో స్థిరపడి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారని ఆయన అన్నారు. ప్రస్తుతం కళాశాల నూతన భవన నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని,అందరికీ అనుబంధమైన పాత కళాశాల భవనం వచ్చే 5 సంవత్సరాల నాటికి అందుబాటులో వుండదని ఆ నేపథ్యంలో ఆనాటి తరగతి గదులు, స్నేహాలు, అనుభవాలను మరోసారి స్మరించుకునే అరుదైన అవకాశంగా ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని పూర్వ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ వేడుకల ద్వారా పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్ తరాల విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచే విధంగా కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. రాష్ట్రం నలుమూలలతో పాటు దేశ విదేశాల నుండి కూడా పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ హాజరై ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్,కోశాధికారి ఆనంద్ కుమార్, మహిళా కార్యదర్శి జయశ్రీ,ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి, ఈ. శ్రీనివాస్ రావు, మహేందర్, దొడ్డిపల్లి కుమార్, బాల్నే భావన రిషి,గన్ను సురేందర్,శశి,పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



# మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల, చీరల పంపిణీ

పాల్వంచ, మార్చి 25: (వాయిస్ టుడే): హీరో రామ్ చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహిస్తున్న వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ములకలపల్లి మండలం, ఓట చెరువు గ్రామంలోని గొత్తి కోయ ఆదివాసులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఖాసిం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సుమారు 150 కేజీల బియ్యం, కూరగాయలు మరియు 30 చీరలను నిరుపేద ఆదివాసులకు పంపిణీ చేశారు. తమ అభిమాన నటుడి పుట్టినరోజును ఆడంబరాలకు పోకుండా, పేదలకు సాయం చేస్తూ జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ.రామ్ చరణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తాం, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గోలి సందీప్, లక్ష్మీనారాయణ, రహీం, శ్యామ్ భాషా, మస్తాన్, నాగరాజు, పాల్గొన్నారు.

# సమన్వయంతో మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




తొర్రూరు, మార్చి 25 వాయిస్ టుడే : సమన్వయంతో మునిసిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలని, దానికి ప్రభుత్వ పక్షాన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరు కాగా కమిషనర్ వక్కల శ్యాంసుందర్ బడ్జెట్ వివరాలను చదివి వినిపించారు.ఆదాయ, వ్యయం వివరాలతో పాటు వివిధ పథకాల ద్వారా ఆదాయాన్ని ఆశిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూపొందించిన బడ్జెట్లో ఆదాయం రూ.17.84 కోట్లు కాగా వ్యయం 17.83 కోట్లుగా ఆమోదం తెలిపారు. వివిధ పద్దులపై చర్చించి ఆదాయాన్ని సమకూర్చుకునే దిశగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో సభ్యులు అభిప్రాయ పడ్డారు.2026-- 27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.17.84 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్ కు సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... బడ్జెట్ కు అనుగుణంగా నిధులు సమకూర్చుకొని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు.ప్రజలపై భారం పడకుండా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచనలు చేశారు.మున్సిపల్ పట్టణ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయాలని అందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు, వార్డులలో అంతర్గత అభివృద్ధి పనులు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు, పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి, చెట్లు నాటడం, పచ్చదనం, పరిశుభ్రత పాటించడం, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా షెడ్యూలు ప్రకారం కేటాయించిన అభివృద్ధి పనులు నిర్వహించాలన్నారు. తమ వార్డు పరిధిలో ఏం జరుగుతుందనే అంశాలను గమనిస్తూ ఉండాలని, యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ సేవిస్తూ ఎవరైనా తారసపడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని తెలిపారు,ప్రతి పనిని నిర్వహించడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిల్ సమావేశం ఆమోదం తీసుకొని పనులను ప్రారంభించాలని, పట్టణంలో ఎప్పటికప్పుడు ఉదయమే శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ యొక్క పన్నులను చెల్లించాలని, తద్వారా పట్టణ అభివృద్ధికి తమ భాగస్వామ్యం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ సోమ రజిని, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నందికొండ 2026-27 మున్సిపల్ బడ్జెట్ సమావేశం

**మున్సిపల్ కౌన్సిల్ సమావే 26.47 కోట్ల బడ్జెట్ ఆమోదం**

**నందికొండను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం**

**మున్సిపల్ చైర్పర్సన్ మానస స్వర్ణ**




నాగార్జునసాగర్ మార్చి 25 (వాయిస్ టుడే): నందికొండ మునిసిపల్ కార్యాలయంలో బుధవారం పురపాలక సంఘ 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం నిర్వహించారు. నందికొండ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మానస స్వర్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మునిసిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 26.47 కోట్లు అధికారులు రూపొందించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మానస స్వర్ణ మాట్లాడుతూ,నందికొండ పురపాలక సంఘాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, తాగునీరు,పారిశుద్ధ్యం మరియు వీధి దీపాల నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,వైస్ చైర్మన్,రాజా ప్రసాద్,వివిధ వార్డుల కౌన్సిల్ సభ్యులు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# అత్నూర్ గ్రామంలో మూర్కి కాలువ నిర్మాణ పనుల ప్రారంభం

ఝరాసంగం మార్చ్ 25 (వాయిస్ టుడే) : న్యాల్కల్ మండల కేంద్రం అత్నూర్ గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ పథకం ద్వారా ఎంపీ. కోట కింద మంజూరైన రూ. 10,00,000 నిధులతో చేపట్టిన మూర్కి కాలువ నిర్మాణ పనులను గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్చన యాదవ్, రావు పటిల్, మాజీ వైస్ ఎంపీపీ మొహమ్మద్ గౌసుద్దీన్, మాజీ జడ్పీటీసీ శివాజీ రావు పటిల్, మాజీ సర్పంచ్ సంగ్రామ్ పటిల్, మలిపటేల్, అశోక్ రావు పటిల్, మొహమ్మద్ రఫియుద్దీన్, మజీద్ కమిటీ అధ్యక్షులు ముస్తఫా సాబ్, ఉప సర్పంచ్ వినయ్ పటిల్, జనాభాయ్, అశోక్, అశోక్ పటిల్, వార్డు సభ్యులు మొహమ్మద్ సమీర్, షేక్ నాసర్, ఎం. మాణిక్, హనుమంతు, గోవింద్, జలీల్ సాబ్, చంద్ పాషా పటేల్, నిల్లయ్య గౌడ్, కయ్యుముద్దీన్, యూనుస్, మోలిసాబ్, వాసిమ్ పటేల్, నైముద్దీన్, మహెబూబ్ పటేల్, ఆఫ్సర్, రఫీక్ పటేల్, మౌలా పటేల్, షకూర్ మియా, మిస్లిద్దీన్, గఫూర్ సాబ్, యూసఫ్, మైతాబ్, కలీమ్ పటేల్, అమృత, ఇస్మాయిల్ పటేల్, గుండప్ప, శంకర్, జంగీర్ మియా, అంజన్న, నర్సింలు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరు చేసిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, జహీరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఐతీ. చంద్రశేఖర్, మాజీ మంత్రివర్యులు మరియు మండల నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పోగొట్టుకున్న మొబైల్స్ బాధితులకు తిరిగి అందజేత

**- ఎస్సై చంద్ర కుమార్**




సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-25 వాయిస్ టుడే : సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గర్రెపల్లి గ్రామానికి కి చెందిన దీకొండ తిరుపతి, సుద్దాల గ్రామానికి చెందిన కాలువల నరేష్, భూపతిపూర్ గ్రామానికి చెందిన ఆత్రం ప్రకాశ్, గాదె సంపత్ రెడ్డి అనే వ్యక్తులు ఫోన్ లు పోగొట్టుకోవడం తో సుల్తానాబాద్ పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ లను గుర్తించి బుధవారం సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ బాధితులకు ఫోన్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్న దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలి అని అన్నారు.



# ఫతేపూర్ మైసమ్మ దేవాలయం ఆవరణంలో శ్రద్ధతో పరిశుభ్రత నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు

మహబూబ్నగర్ జిల్లా మార్చ్ 25 (వాయిస్ టుడే) : జడ్చర్ల/ నవబుపేట్ మండలం పరిధిలో ఉన్న శ్రీశ్రీ ఫతేపూర్ మైసమ్మ దేవాల యం ఆవరణంలో బుధవారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు జరిగింది. సందర్భంగా ఆలయం ఆవరణంలో పరిశుభ్రంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు మరియు వెంకటేష్, మరియు రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు

మహబూబ్నగర్ జిల్లా మార్చ్ 25 (వాయిస్ టుడే) : జడ్చర్ల /నవాబు పేట్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు ఈ ఈ కార్యక్రమాని నవాబుపేట్ గ్రామ సర్పంచ్ గీత రాణి ప్రారంభించారు. వైద్య పరీక్షలు డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, తహసీల్దార్ సువర్ణ , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు పరీక్షలను సుమారు 824 మంది హాజరయ్యారు అనంతరం, వివిధ గ్రామాల ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

# సిరిసిల్ల నేతన్నల కష్టాలపై విన్నపం


– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను, మంత్రులు తుమ్మలను కలిసిన కేటీఆర్


రూ. 38 కోట్ల విద్యుత్ భారం రద్దు చేయాలి.

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న బ్యాక్ బిల్లింగ్ మరియు సర్చార్జి మొత్తాలను పూర్తిగా మాఫీ చేయాలి.

**పాత బకాయిలతో సంబంధం లేకుండా, పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా ఆదేశాలు ఇవ్వాలి**

**కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టకుండా తక్షణ ఆర్థిక వెసులుబాటు కల్పించాలి**





రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 25 (వాయిస్ టుడే); సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని కోరుతూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారిని కలిశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌చార్జిల భారం పై ఆయన కు సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేసి, వాటిని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసెంబ్లీ లో ఉపముఖ్యమంత్రిని కలిసి ఒక లేఖను అందజేశారు. సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో 25 హెచ్.పి. వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుందని, అయితే ప్రస్తుతం విద్యుత్ అధికారులు విధిస్తున్న 'బ్యాక్ బిల్లింగ్' భారం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆయన వివరించారు.

**రూ. 38 కోట్ల విద్యుత్ భారం రద్దు చేయాలి**

2016 నుండి 2024 వరకు ఉన్న కాలానికి సంబంధించి సుమారు 127 ఎస్.ఎస్.ఐ (SSI) యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారని, అది సర్‌చార్జిలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ భారీ బకాయిలను చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటంతో పాటు, ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లుల భారాన్ని మానవీయ కోణంలో రద్దు చేసి నేతన్నను అదుకోవాలన్నారు.

**కెటిఅర్ ప్రభుత్వానికి చేసిన ప్రధాన విన్నపాలు:**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, కార్మికుల ఉపాధిని రక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరుతూ కింద పేర్కొన్న అంశాలపై విజ్ఞప్తి చేశారు:

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న బ్యాక్ బిల్లింగ్ మరియు సర్చార్జి మొత్తాలను పూర్తిగా మాఫీ చేయాలి. పాత బకాయిలతో సంబంధం లేకుండా, పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా ఆదేశాలు ఇవ్వాలి. కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టకుండా తక్షణ ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. సిరిసిల్ల నేతన్నల సమస్య కేవలం ఒక ప్రాంతానిది కాదని, అది వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించినదని కేటీఆర్ గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. కెటిఅర్ గారితోపాటు ఏంఏల్సీ ఎల్ రమణ గారు కూడా ఉన్నారు.



## కవిత డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో ముగిసిన మెడికల్ కోడింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం

ఖమ్మం, మార్చ్ 25 ( వాయిస్ టుడే): స్థానిక గట్టయ్య సెంటర్‌లోని కవిత డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో గత మూడు రోజులుగా మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ మీద లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ టాస్క్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ప్రోగ్రాం కు ట్రైనర్స్ జి లోకేష్ మరియు ఎన్ నవీన్ లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు మెడికల్ కోడింగ్ ఉద్యోగ అన్వేషణలో కావలసిన శిక్షణను మెలుకువలు అందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ పి.ఉషా కిరణ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. రాధాకృష్ణమూర్తి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రోజా రాణి మరియు టాస్క్ ఖమ్మం ఆర్ ఎం పి.దినేష్ మాట్లాడుతూ లైఫ్ సైన్సెస్ లో మెడికల్ కోడింగ్ ప్రాముఖ్యతని వివరించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మరియు జీవ సాంకేతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.పవన్ కుమార్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## వేములవాడలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలు

వేములవాడ, మార్చి 25 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాల్లో భాగంగా 7వ రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భం గా శ్రీ సీతారాముల స్వామి వారికి పంచోప నిషత్తు విధానంలో అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ రామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు ఘనంగా నిర్వహించారు. అలాగే పుణ్యవచనం, యాగశాల ప్రవేశం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ వంటి యాగశాల కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సీతా చంద్ర రామస్వామి నవరాత్రోత్సవాల్లో భాగంగా యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్యా దాతలు గా మరింగంటి విజయసారథి--కర్ణ దంపతులు పాల్గొనగా, వేద పండితులు ఆచార్యులుగా వ్యవహరించారు. శ్రీరామ నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు రామాయణ పారాయణం, శ్రీరామ గీత, ఆధ్యాత్మిక రామాయణ పారాయణాలను ఏకాంతంగా నిర్వహించారు. శంకర మఠం లో రామాయణ ప్రవచనం నిర్వహించనున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీతో కేసులను పరిష్కరించుకోండి : జిల్లా ఎస్పీ



రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 25 (వాయిస్ టుడే) ఈ నెల 28వ తేదీ శనివారం రోజున నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోని రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారం తో పరిష్కరించుకోవలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. ఈ లోక్ అదాలత్ లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలని సూచించారు. జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ కుదిరేలా అవగాహన కల్పిస్తారని తెలిపారు.కాబట్టి తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించు కోవాలని భావించే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.



## పిట్లంలో యాదగిరి హాస్పిటల్ ప్రారంభించిన పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్

పిట్లం మార్చి 25 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో యాదగిరి హాస్పిటల్‌ను గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నూతన ఎంబీబీఎస్ డాక్టర్ " పి అమృత రావు తో ఆసుపత్రి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కార్యక్రమంలో పాల్గొని హాస్పిటల్ ప్రారంభాన్ని అభినందించారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## రాంపూర్ హరినామ సప్తలో ఆధ్యాత్మిక బోధనలు

పిట్లం మార్చి 25 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న అఖండ హరినామ సప్తలో మంగళవారం రాత్రి మాడపోచయ మహారాజ్ ఆధ్వర్యంలో బాల్కి చెందిన అనసూయ రెడ్డి కీర్తనలో స్వామివారి ప్రవచనాలు భవద్గీత ఆధ్యాత్మిక విషయాలు వినిపించారు. ఈ సందర్భంగా భక్తులకు భగవంతుడిపై నమ్మకం, ప్రార్ధన విధానం, స్త్రీమూర్తిని మాతృమూర్తిగా గౌరవించాల్సిన ప్రాముఖ్యతపై ఆధ్యాత్మిక బోధనలు చేశారు.



## ప్రజల కోసం ప్రజా సేవ కోసం ఎంతటి కష్టానికైనా సిద్ధం

రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 25 (వాయిస్ టుడే) సిరిసిల్ల పట్టణానికి చెందిన 26వ వార్డు కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నాడు. ఈ క్రమం లో తన మిత్రుని బంధువైన ఎల్లారెడ్డి పేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వేముల భాస్కర్ అనే వ్యక్తి గృహ నిర్మాణం కొరకై ఎంబీఎస్ అనే ప్రైవేట్ కంపెనీలో 18 లక్షల లోన్ తీసుకున్నాడు. అనంతరం అప్పుల బాధతో అకాల మరణం చెందాడు. ఈ విషయం నరేష్ కు తెలియడంతో సంస్థ అధికారులతో మాట్లాడి ఆ 18 లక్షల రుణాన్ని ఎన్నో ప్రయాసలకు ఓర్చి మాఫీ చేపించి వారి కుటుంబానికి అండగా నిలిచాడు . ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ..మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అడుగు జాడల్లో తాను నడుస్తున్నానని తనకు కేటీఆర్ రోల్ మోడల్ అని ప్రజల కోసం ప్రజా సేవ కోసం ఎంతటి కష్టానికైనా సిద్ధమని అన్నారు.



## ఆయిల్ పామ్ పంటకు ప్రోత్సాహం

**బొంతకుంటపల్లిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పర్యటన**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా మార్చి–25 వాయిస్ టుడే : జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట విస్తరణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం బొంత కుంట పల్లి గ్రామంలో పర్యటించారు. బొంత కుంట పల్లి గ్రామంలోని ఆయిల్ ఫామ్ తోటలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, బోంతకుంటపల్లి గ్రామంలో ముప్పై ఎకరాలలో సాగు అవుతున్న ఆయిల్ పామ్,నాలుగు ఎకరాలలో కోకో పంటలను పరిశీలించి క్రాప్ ఎప్పటి వరకు వస్తుందో ఆరా తీశారు. ఆయిల్ పామ్ తోటలో కోకో అంతర్ పంట సాగు చేసుకోవచ్చని తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో మూడు వందల యాభై ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. రాబోయే జూన్ నెల నుంచి కొన్ని చోట్ల ఆయిల్ పామ్ పంట కోతలు ప్రారంభమవుతాయన్నారు. మండలంలో ఆయిల్ ఫామ్ సాగు మరింత విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో నరీగా క్రింద గడ్డి తొలగింపు చేర్చితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు కలెక్టర్ ను కోరారు. ఆయిల్ పామ్ పంట సంబంధించి అధికారులు కంపెనీ ప్రతినిధుల నుంచి ఎప్పటికప్పుడు సూచనలు అందుతున్నాయని రైతులు తెలిపారు. పంట పురోగతి పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేసి మరింత వేగంగా పంట విస్తరణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నిధులు ప్రభుత్వం రెగ్యులర్ గా విడుదల చేస్తుందని తెలిపారు. బొంతకుంటపల్లి గ్రామంలో ఆసరి రమ్య అనే లబ్ధిదారులు కడుతున్న ఇంటికి ఇప్పటివరకు ప్రభుత్వం మూడు లక్షల నలభై వేల రూపాయలు విడుదల చేసిందని, ఇంటి నిర్మాణం పనులు పూర్తిచేస్తే మిగిలిన డబ్బులు విడుదల అవుతాయని, పదిహేను రోజుల వ్యవధిలో పెండింగ్ పనులు పూర్తి చేయాల్సి ఫైనల్ బిల్లు సబ్మిట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎం.పి.డి.ఓ దివ్య దర్శన్ రావు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్‌లోని బీసీ గురుకులంలో వైద్య శిబిరం

**600 మంది విద్యార్థులకు నిపుణులైన డాక్టర్లతో పరీక్షలు**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో వైద్య పరీక్షలు**

నాగార్జునసాగర్,మార్చి 25( వాయిస్ టుడే): గురుకుల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు,ప్రిన్సిపల్ రవికుమార్ సమక్షంలో వైద్యాధికారులు ఈ శిబిరాన్ని ప్రారంభించారు.సుమారు 600 మంది విద్యార్థులకు ఒకే చోట మూడు రకాల ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించరు. డాక్టర్ మంగుతా (పీడియాట్రీషియన్) విద్యార్థుల ఎదుగుదల,పోషకాహార లోపాలపై పరీక్షలు చేశారు.కంటి నిపుణులు డాక్టర్ మానస ఆధ్వర్యంలో విద్యార్థులకు దృష్టి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి సూచనలు ఇచ్చారు.డాక్టర్ నాగజ్యోతి ఆధ్వర్యంలో దంతాల ఆరోగ్యం మరియు నోటి పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులకు కేవలం పరీక్షలే కాకుండా,వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రాంబాబు, రజితలతో పాటు హెల్త్ సూపర్వైజర్ రజిని,సిబ్బంది సునీత,లలిత తదితరులు పాల్గొన్నారు.




## శరీరానికే మరణం... స్నేహానికి కాదు అని నిరూపించుకున్న మిత్రులు

శాయంపేట(వాయిస్ టుడే): తమ స్నేహితుడు చనిపోయినా అతన్ని మరిచిపోలేదు. అతని పుట్టినరోజును గుర్తుపెట్టుకుని బాధాతప్త హృదయాలతోనే వేడుకలు నిర్వహించారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అరికిల్ల ప్రవీణ్ ఆర్మీ జవాన్ గా విధులు నిర్వహించేవాడు. గత ఏడాది అనివార్య కారణాల వలన మరణించాడు.చిన్ననాటి నుంచి చివరి క్షణం వరకు ప్రతీ ఒక్కరి జీవితంలో స్నేహితుని పాత్ర మరువలేనిది. అయితే బ్రతికున్నప్పుడు సాటి వ్యక్తి కష్టసుఖాల్లో నేనున్నా అన్న భరోసా ఇవ్వలేని బంధువుల కంటే అన్నింటా నీవెంటే ఉంటానంటూ ధైర్యాన్నిచ్చే స్నేహితులు ఎప్పుడూ ప్రత్యేకమే. అయితే ఆ స్నేహం బతికున్నన్ని రోజులే కాదు చనిపోయిన తర్వాత కూడా ఉంటుందని నిరూపించారు ఈ స్నేహితులు. స్నేహితుడు మరణించినా అతని జ్ఞాపకాలు నెమరేసుకుంటున్నారు. చనిపోయిన తమ స్నేహితుని పుట్టినరోజును ఘనంగా నిర్వహించి, సేవా కార్యక్రమాలు చేపట్టి తమ స్నేహభావాన్ని చాటుకున్నారు.



## ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎల్లారెడ్డిపేటలో హౌసింగ్ మోడల్ హౌస్,**

**గుండారంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు.**

ఎల్లారెడ్డిపేట, మార్చి 25(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లో హౌసింగ్ మోడల్ హౌస్ ను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల కింద ఎంపిక చేసిన పైలెట్ గ్రామం ఎల్లారెడ్డిపేట మండలం గుండారానికి చెందిన సిద్ధాల అఖిల, కంకణాల శ్రీలత, ఇందిరాల మమత, లకావత్ సునీత ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు, ప్రజాప్రతి నిధులతో కలిసి పండుగ వాతావరణం లో ప్రారంభిం చారు. గృహ ప్రవేశం చేసి, లబ్ధిదారుకు శు భాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ,ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 10 శాఖల ఆధ్వర్యం లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. హౌసింగ్ శాఖ ఆద్వర్యం లో నిర్మించిన మోడల్ హౌస్ లో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు, స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం సూచించిన ధరలోనే ఇండ్లను నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని, లబ్ధిదారు లకు అన్ని రకాల సామగ్రి, పనివారు అందుబాటులో ఉండేలా చూసుకో వాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటిదాకా 777 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యా యని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడిం చారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకో వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమం లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.



## బెజ్జంకి జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్,మార్చి 25(వాయిస్ టుడే):బెజ్జంకి శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హైదరాబాద్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆలయ ధర్మకర్తలను కోరారు.ఆలయంలో ప్రతియేటా చైత్ర శుద్ధసప్తమి నుంచి చైత్ర బహుళ సప్తమి వరకు జరిగే ఈ బ్రహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలన్నారు.ఏకశిలతో నిర్మితమైన ఈ ఆలయానికి ఎంతో ప్రాశస్యత ఉందని,కోరికలు తీర్చే ఇలవేల్పుగా భావిస్తూ భక్తులు ఈ జాతరకు కరీంనగర్,సిద్ధిపేట, హైదరాబాద్, వరంగల్,నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచే కాకుండా నాగపూర్,నాందేడ్, గుల్బర్గా,ముంబాయి వంటి దూర ప్రదేశాల నుంచి భారీగా తరలి వస్తుంటారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. విజయవంతంగా జాతర నిర్వహించేందుకు అందరూ తమవంతు సహకారం అందించాలని కోరారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆకాంక్షించారు.అంతకు ముందు ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్ పూజారి,ధర్మకర్తలతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు.స్వామివారి కళ్యాణం, శకటోత్సవం,రథోత్సవాలకు హాజరు కావల్సిందిగా వారు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్,మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఆలయ పూజారి శేష మధుసూదనచారి,ధర్మకర్తలు బెజుగాం ప్రసాద్,గుబిరే చంద్రం,పొట్లపల్లి ప్రభాకర్, బోనాల మల్లేశం,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,పురుమ నారాయణరెడ్డి,ఐలేని మహేందర్ రెడ్డి,బుట్ల చంద్రప్రకాశ్,ఇస్కిల్లా ఐలయ్య,బోనగిరి శ్రీనివాస్,కొండ్ల ప్రకాష్, జంగిటి శంకర్,దొమ్మాటి శ్రీహరి పాల్గొన్నారు.

## పిట్లం ప్రమాదవశాత్తు చెరువులో మునిగి యువకుడు మృతి



పిట్లం మార్చి 25 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా పిట్లం గ్రామానికి చెందిన పడమటి కిరణ్ (30) ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతిచెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, కిరణ్ ఉదయం సుమారు 10 గంటల సమయంలో గ్రామంలోని పెద్ద చెరువుకు ఈత కొట్టడానికి వెళ్లి నీటిలో మునిగిపోయాడు. ఈ ఘటనపై మృతుడి తల్లి నర్సవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు పిట్లం ఎస్సై వెంకట్రావు తెలిపారు. మృతుడికి వివాహం కాగా, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మధ్య దళారుల బారిన పడి మోసపోకుండా మద్దతు ధర 2400 పొందండి...**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**

**కొనుగోలు సెంటర్ ఏర్పాటు పట్ల మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు, స్థానిక నాయకులు**



చిగురుమామిడి, మార్చి 25 (వాయిస్ టుడే): రైతులు కష్టపడి పండించిన మొక్కజొన్న పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. మధ్య దళారులపై ఆధారపడకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి విక్రయిస్తే మెరుగైన మద్దతు ధర పొందవచ్చని ఆయన సూచించారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో డీసీఎంఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, తహశీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపల్లి పూర్ణచందర్ రెడ్డి తదితరులు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఈ ధరను పొందాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు వారంరోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు. చిగురుమామిడి మండలం మెట్ట ప్రాంతంగా ఉండి, దాదాపు రెండు వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతోందని పేర్కొన్నారు. రైతులు అధిక ఆదాయం ఇచ్చే పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే స్పందించి మండల కేంద్రంలో కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయించడంపై రైతులు, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ కుతుబుద్దీన్, పూల లచ్చిరెడ్డి, వంగ కనకయ్య, పచ్చిమట్ల జగన్ గౌడ్, పూదరి వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్, బోయిని ప్రశాంత్, వంటకాల రంజిత్ రెడ్డి, మార్క్‌ఫెడ్ అధికారులు, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ రాగుల శ్రీకాంత్ రెడ్డి, రాగుల నవీన్ రెడ్డి, ఏఈఓలు ఎగ్గోజు సాయికుమార్, ప్రణయ్, హమాలి కార్మికులు చంద్రయ్య, భాస్కర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల ప్రాణాలతో చెలగాటమా !!

**విధి నిర్వహణలో ప్రమాదం,లైన్ మెన్‌కు తీవ్ర గాయాలు**

**ఇన్సూరెన్స్,భద్రత పరికరాలు లేక తీవ్ర ఇబ్బందులు**

**మున్సిపల్ కార్మికుల కోసం ప్రత్యేక ప్రమాద ఆర్థిక నిధిని ప్రకటించాలి**

**కరీంనగర్ మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్**

కరీంనగర్,మార్చి 25(వాయిస్ టుడే): విధి నిర్వహణలో భాగంగా మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన మున్సిపల్ విద్యుత్ లైన్ మెన్ శివకృష్ణను కరీంనగర్ మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్,58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ పరామర్శించారు.జిల్లాలోని బొమ్మకల్ ప్రాంతానికి చెందిన శివకృష్ణ అల్గునూరు ప్రాంతంలో విధులు నిర్వహిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగని శ్రీనివాస్ తో కలిసి సర్దార్ రవీందర్ సింగ్ సురక్ష ఆసుపత్రికి చేరుకుని బాధితుడిని పరామర్శించారు.లైన్ మెన్ శివకృష్ణ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, అతనికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని,అయితే వారికి సరైన రక్షణ పరికరాలు, భద్రతా ప్రమాణాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చాలా మంది లైన్ మెన్‌లు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకుండా పనిచేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. మున్సిపల్ కార్మికుల ప్రాణాలకు విలువ లేదా? రోజూ ప్రాణాల మీదకు తెచ్చుకుని పనిచేస్తున్న లైన్ మెన్‌లకు కనీస భద్రతా పరికరాలు కూడా అందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యం అని విమర్శించారు.మున్సిపల్ కార్మికులందరికీ తక్షణమే నాణ్యమైన భద్రతా పరికరాలు (సేఫ్టీ కిట్లు,గ్లవ్స్, హెల్మెట్లు) అందించాలని,ప్రతి కార్మికుడికి సమగ్ర ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని సర్దార్ రవీందర్ సింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని కూడా ఆయన కోరారు.పేద కుటుంబాలకు చెందిన ఈ కార్మికులు ప్రమాదాలకు గురైతే వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.గాయపడిన శివకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తానని సర్దార్ రవీందర్ సింగ్ హామీ ఇచ్చారు.

## రోహిత్ వేముల చట్టాన్ని అడ్డుకుంటాం

**రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి**



కరీంనగర్,మార్చి 25(వాయిస్ టుడే): అగ్రవర్ణ విద్యార్థులను వేదింపులకు గురి చేసి, మానసికంగా కుంగతీయలని విద్య సంస్థలలో రోహిత్ వేముల చట్టాన్ని అడ్డుకొని తీరుతామని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.రోహిత్ వేముల చట్టం తీసుకువచ్చి అగ్రవర్ణ విద్యార్థులను తెలంగాణ రాష్ట్రంలో చదవకుండా చెయ్యాలనేది ఒక కుట్రపూర్తంగా ప్రభుత్వం ఆడుతున్న నాటకం అని సంధి తిరుపతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఒకే తరగతి గదిలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి విద్యార్థులు ఇప్పటివరకు చదువుకోవడం జరిగింది.కానీ రోహిత్ వేముల చట్టం వచ్చిన తర్వాత అగ్రవర్ణ విద్యార్థులు క్లాస్ రూమ్ లో ఒకే బెంచ్ లో కూర్చోవాలన్నా భయభ్రాంతులకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయి.ఈ చట్టం ఎక్కువగా అగ్రవర్ణ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టి అగ్రవర్ణ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రభావం చూపుతుంది.రోహిత్ వేముల చట్టం ద్వారా అగ్రవర్ణం విద్యార్థులను బ్లాక్ మెయిల్ చేసి లేనిపోని కేసుల్లో ఇరికించి చదవకుండా చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని ఆయన అన్నారు.ముఖ్యంగా అగ్రవర్ణ అమ్మాయిలను టార్గెట్ గా చేసి వారికి నచ్చినట్టుగా ప్రవర్తించి బ్లాక్ మెయిల్ ద్వారా లొంగదీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ఈ చట్టం ప్రభుత్వం అగ్రవర్ణాలపై ఒక పథకం ప్రకారం కుట్రలు పన్నుతుంది అగ్రవర్ణ ప్రజలను బతకకుండా చేస్తుందని అన్నారు.తాజాగా ఈ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు విధి విధానాలను రూపకల్పన క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.రెడ్డి సామాజిక వర్గం అనుకున్నది ఒక్కటి అయ్యింది ఒక్కటి,కక్షగట్టి రెడ్డి సామాజిక వర్గాన్ని అనుగదొక్కడం జరుగుతుంది.ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఈ ప్రభుత్వాన్ని వాళ్ళు తీసుకునే నిర్ణయాలను చట్టాల ద్వారానే ఎదుర్కొంటాం అని సంధి తిరుపతి రెడ్డి అన్నారు.

## ఓపెన్ జిమ్ మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందిస్తాం... మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**

**ఉల్లంపల్లి గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు... సర్పంచ్ అలువాల శంకర్**



చిగురుమామిడి, మార్చి 25 (వాయిస్ టుడే): గ్రామ అభివృద్ధి దిశగా ఉల్లంపల్లి మరో కీలక ముందడుగు వేసింది. గ్రామంలో ఓపెన్ జిమ్ మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల విశేష ఆదరణను పొందింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, రవాణా సౌకర్యాల మెరుగుదల దిశగా ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.5 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ అలువాల శంకర్ తెలిపారు. అదేవిధంగా రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా గ్రామంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని వివరించారు. గ్రామ అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించిన సర్పంచ్ అలువాల శంకర్, భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కానవేని జితేందర్, వార్డు సభ్యులు కోల స్వరూప, రజిత, సుదగోని రమాదేవి, ఇందిరా, కొత్త మధు, కోల ప్రభాకర్, పంచాయతీ సెక్రటరీ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేని శివ కుమార్, గ్రామ పెద్దలు బల్లు బాల లింగం, కానవేని ఓదయ్య, మల్లయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అలాగే యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

**ఉపాధి కూలీల పట్ల అలసత్వం వహిస్తే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం... గూడెం లక్ష్మి**

చిగురుమామిడి, మార్చి 25 (వాయిస్ టుడే): ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ప్రభుత్వం కల్పించాల్సిన కనీస సౌకర్యాలను అందించడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, మాజీ ఎంపీటీసీ గూడెం లక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండలో పనులు చేస్తున్న కూలీల పరిస్థితి దయనీయంగా మారిందని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని ఆమె ఆరోపించారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ఎర్రగుంటలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం గూడెం లక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా నక్క కేతవ్వ, బొల్లి ఎంకవ్వ, బెజ్జంకి ఓదవ్వ, జిల్లెల్ల రజిత, బెజ్జంకి కనకవ్వ తదితర కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ పనుల ప్రదేశాల్లో త్రాగునీరు, నీడ, ప్రథమ చికిత్స పెట్టెలు వంటి కనీస వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఈ కారణంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆరోగ్యపరమైన సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఫీల్డ్ అసిస్టెంట్లు సమయానికి మొబైల్ యాప్‌లో హాజరు నమోదు చేయకపోవడం, పనుల గుర్తింపులో ఆలస్యం వంటి కారణాల వల్ల కూలీలకు కూలీ డబ్బులు ఆలస్యంగా అందుతున్నాయని తెలిపారు. ఇప్పటికే వ్యవసాయ పనులు లేక ఉపాధి పనులపై ఆధారపడుతున్న కూలీలు, చేసిన పనికి నెలలు గడిచినా వేతనం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో ఐరిస్ కాప్చర్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో కూలీలు గంటల తరబడి మండుటెండలో వేచి ఉండాల్సి వస్తోందని కూలీలు తమ బాధను వ్యక్తం చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ లోపించడంతోనే ఈ పరిస్థితి నెలకొంది అని ఆమె విమర్శించారు.

# సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

**మానసిక సమస్యలు ఉన్న వారికి 14416 ద్వారా టెలీ మానస్ 24/7 అందుబాటులో..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల, మార్చి 25(వాయిస్ టుడే): అన్ని శాఖల అధికారులు సమన్వయం తో డ్రగ్స్ ను నియంత్రిం చాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో సంబంధిత అధికారుల తో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లా లో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘం గా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించు కొని అమలు చేయాలని సూచించారు. 14416 ఆన్లైన్ ద్వారా 24/7 టెలీ మానస్ సేవలు అందుబాటు లో ఉంటాయని వివరించారు. మానసికం గా ఇబ్బంది పడే వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు. డ్రగ్స్, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో సమన్వయం తో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు.

మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఈఓ శరత్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వ్యవసాయ, డ్రగ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి జయంతి వేడుకలు



సిరిసిల్ల, మార్చి 25 (వాయిస్ టుడే) ఏఐటీయూసీ కార్మిక భవన్ సూభాష్ నగర్ సిరిసిల్ల లో బుధవారం ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు ముఖ్య అతిధులు గా రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు ఎండీ.యూసుఫ్, రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ నర్సింహాన్న, జిల్లా ఇంచార్జ్ టేకుమల్ల సమ్మయ్య, జిల్లా సిపిఐ కార్యదర్శి మంద సుదర్శన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అసంఘటీత కార్మికులకు కనీస వేతనం ప్రకారం 26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే వారందరిని పెర్మినెంట్ చేయాలని, కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. దేవస్థాన కార్మికులకు దేవస్థానమే నేరుగా వేతనాలు ఇవ్వాలని, అంగన్వాడీ లకు ఎన్నికల హామీలు నెరవేర్చలని, మిడ్ డే మీల్స్ కార్మికులను ద్రోహం చేసే సెంట్రలైజ్ కిచెన్ విధానం మానాలని అన్నారు. 2 ఏఎన్ఎం సమస్యలు పరిష్కరించాలి, ఆశాలకు 18 వేలు ఇవ్వాలి, మున్సిపల్ లో కారుణ్య నియమాకాలు చెయ్యాలి, పవర్ లూం కార్మికులకు వర్కర్ టూ ఓనర్ పథకం అమలు చేయాలి, బీడీ కార్మికులకు విడిఏ ప్రకారం వేతనాలు చెల్లించాలి, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నిధులు అందేలా చూడాలి ప్రయివేటీకరణ ఆపాలి, రక్త పరీక్షలు ఆపాలి అన్నారు. అనంతరం సురవరం సుధాకర్ రెడ్డి జయంతి సందర్భంగా పూలమాల వేసి, జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అజ్జ వేణు, వడ్డెపెల్లి లక్ష్మన్, రాజేశ్వరి, కేతవ్వ, కే.వి. అనసూర్య, గాజుల రాధా, సుంకణపెల్లి శాంత, చొప్పరి అంజలి, ఎదురుగట్ల మమత, కోకాపెల్లి శాంత, తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ కేసులపై ఫోకస్ పెట్టాలి

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

కరీంనగర్,మార్చి 25(వాయిస్ టుడే): పోలీస్ కమిషనరేట్‌లో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పెండింగ్ కేసుల పురోగతిని వివరించారు.కేసుల దర్యాప్తు వేగవంతం చేయడం,శాంతిభద్రతల పరిరక్షణపై విస్తృతంగా చర్చ జరిగింది. 2024 వరకు పెండింగ్‌లో ఉన్న కేసులు,ఈ ఏడాది నమోదైన తీవ్ర నేరాల స్థితిగతులను సమీక్షించారు.ముఖ్యంగా ఆస్తి నేరాలు,మహిళలపై దాడులు,పోక్సో చట్టం కింద కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలని,సీఈఐఆర్ పోర్టల్ వినియోగాన్ని విస్తరించాలని సూచించారు.సీసీటీవీ కెమెరాల జియోట్యాగింగ్‌పై దృష్టి సారించాలని పేర్కొన్నారు.మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని,ఇసుక అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌పై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు పెంచాలని,ట్రాఫిక్ నియంత్రణను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్,అదనపు డీసీపీలు వెంకటరమణ,భీంరావు, ఏసీపీలు వేణుగోపాల్,శ్రీనివాస్, విజయకుమార్,వెంకటస్వామి, మాధవి,యాదగిరిస్వామి,సతీష్ సీఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# మర్రి వెంకటస్వామివి రాజకీయ అరాచకాలు

**జిల్లా పార్టీ నిర్ణయాన్ని వ్యక్తిగతం చేయడం మానుకోవాలి**

**బుద్ధి మార్చుకోకపోతే క్యాడర్ బుద్ధి చెప్తారు**

**సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గం హెచ్చరిక**




కరీంనగర్,మార్చి 25(వాయిస్ టుడే): భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా నిర్మాణ బాధ్యులపై,జిల్లా కార్యదర్శి పై అనవసరపు అవాకులు,చవాకులు పేలితే సహించేది లేదని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గం మర్రి వెంకటస్వామిని తీవ్రంగా హెచ్చరించింది.జిల్లా పార్టీ తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయాన్ని వ్యక్తిగత దూషణలకు వాడుకోవడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడింది.సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి విడుదల చేసిన ప్రకటనలో వెంకటస్వామి తీరుపై నిప్పులు చెరిగారు.కమ్యూనిస్టు సిద్ధాంతాల గురించి మాట్లాడే నైతిక హక్కు మర్రి వెంకటస్వామికి లేదని పార్టీ స్పష్టం చేసింది.గతంలో క్రమశిక్షణారాహిత్యం కారణంగా పార్టీ నుంచి సస్పెండ్ అయిన విషయం అందరికీ తెలుసు. పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తానని గతంలో చేసిన తప్పులను పునరావృతం చేయనని చెప్పిన నిన్ను అనాటి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న చాడ వెంకట రెడ్డి,జిల్లా పార్టీయే కదా తిరిగి పార్టీలోకి తీసుకున్నది.తీసుకున్న తర్వాత జిల్లా పార్టీకి ఒక్క రోజు కూడా సహకరించలేదు.2022 ఆగస్ట్ లో జరిగిన జిల్లా మహాసభలో వెంకటస్వామి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఏనాడు చిత్తశుద్ధితో పనిచేయలేదని విమర్శించింది.అవకాశవాద రాజకీయాలకు అలవాటు పడి గతంలో సిపిఎం లోకి,ఆ తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లి జెడ్పిటిసిగా పోటీ చేసి ఓడిపోయిన చరిత్ర నీది కాదా? అని ప్రశ్నించింది. మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని,అక్కడ పోటీ చేయాలని పార్టీ చెప్పితే పట్టించుకోలేదని, కనీసం పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఏదైనా సమస్య ఉండి ఫోన్ చేస్తే మాట్లాడని,ఫోన్ లిఫ్ట్ చేయని వ్యక్తివి నువ్వు నాయకులను విమర్శించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేసింది.గత మహాసభల నుంచి మర్రి వెంకటస్వామి ఒక "ఇంటి దొంగ"లా వ్యవహరిస్తూ పార్టీ నిర్మాణాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజా సంఘాల్లో విభేదాలు సృష్టించడం, అకారణంగా కమిటీలు రద్దు చేయడం,గ్రూప్ లు కట్టడం,పార్టీ ప్రతిష్టను అప్రతిష్టపాలు చేయడం వంటి అరాచక చర్యలకు పాల్పడుతున్నందునే జిల్లా సమితి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని తెలిపింది.హుజురాబాద్ శాసన సభ ఉప ఎన్నికల్లో,సాధారణ ఎన్నికల్లో అలాగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్టీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి బీజేపీ,బిఆర్ఎస్ నేతలతో రహస్య మంతనాలు జరిపిన చరిత్ర ఉన్న వెంకటస్వామి సిద్ధాంతాలు,విలువలు కలిగిన పార్టీని,వ్యక్తులను దూషించడం మానుకోవాలి అని మండిపడ్డారు.షోకాజ్ నోటీసు ఇచ్చినా సరైన సమాధానం చెప్పుకోలేని స్థితిలో ఉన్న వెంకటస్వామి, ఇప్పుడు సాకులు వెతుక్కోవడం సిగ్గుచేటని పేర్కొంది.అపారమైన రాజకీయ అనుభవం, రాష్ట్ర కార్యదర్శిగా,సిపిఐ ఫ్లోర్ లీడర్ గా పనిచేసి,ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమ నేత చాడ వెంకటరెడ్డిపై కావాలనే విషం చిమ్ముతున్నారని,ఇది పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని కార్యవర్గం స్పష్టం చేసింది.ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి ఆదేశాల మేరకు నాలుగు నెలల పాటు వేచి చూసినా, వెంకటస్వామి వ్యవహార శైలిలో మార్పు రాకపోగా,ఏకంగా పార్టీ నాయకులపై పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టించి,నాయకుల కుటుంబాల మధ్య చిచ్చు పెట్టించే స్థాయికి దిగజారారని మండిపడింది.ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే జిల్లాలో పార్టీ కార్యకర్తలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించింది. నిజాయితీ,నిబద్ధతకు నిలువుటద్దమైన చాడ వెంకట్ రెడ్డిపై వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలు చేస్తే ఊరుకోం అని హెచ్చరించారు.మర్రి వెంకటస్వామిపై పార్టీ నిర్ణయం రాజ్యాంగబద్ధమని,దీనిని ఎవరూ ప్రశ్నించలేరని జిల్లా కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు.



## పంచాయతీరాజ్ రోడ్లకు నిధులు విడుదల చేస్తాం

**ఎమ్మెల్యే కవ్వంపల్లికి మంత్రి సీతక్క హామీ**

మానకొండూర్, మార్చి 25(వాయిస్ టుడే):నియోజకవర్గం పరిధిలో చేపట్టిన పంచాయతీరాజ్ రోడ్లకు సత్వరమే నిధులు విడుదల చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చెప్పారు.మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఆరు మండలాలకు చెందిన సర్పంచులు, పార్టీ నాయకులు అసెంబ్లీలోని చాంబర్ లో వినతిపత్రం అందజేయగా,ఈ మేరకు ఆమె వారికి హామీ ఇచ్చారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి నిధులు విడుదల చేయడమే కాకుండా భవిష్యత్తులు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయిస్తామన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో సుమారు 30.44 కోట్ల రూపాయల విలువ చేసే పనులకు చేపట్టడం జరిగిందని, అయితే నిధులు విడుదల కాకపోవడం వల్ల పనులు అర్థంతరంగా నిలిచిపోయాయని, దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారని,వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని మంత్రిని వారు కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క నిధుల విడుదలకు హామీ ఇచ్చారు.నూతనంగా ఏర్పాటైన గన్నేరువరం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి మంత్రి సీతక్క హామ ఇచ్చారు.మండల పరిషత్ కార్యాలయాన్ని కొనసాగిస్తున్న అద్దె భవనంలో సౌకర్యాలు లేక ఇక్కట్లు గురవుతున్నామని మంత్రి దృష్టికి తీసుకు రాగా,ఆమె సానుకూలంగా స్పందిస్తూ గన్నేరువరం మండల పరిషత్ కార్యాలయానికి త్వరలోనే నూతన కార్యాలయం నిర్మిస్తామని ఆమె హామీ ఇచ్చారు.పచ్చునూరును మండలంగా ఏర్పాటు చేయాలని ఆ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సీతక్కను కోరారు. మానకొండూర్ మండలం పరిధిలోని పచ్చునూరు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని చాలా ఏళ్లుగా ప్రభుత్వాలను కోరుతూనే ఉన్నామని, ఇప్పటికైనా పచ్చునూరును మండలంగా ఏర్పాటు చేయాలని, నూతనంగా ఏర్పాటు చేయనున్న మండలాల జాబితాలో పచ్చునూరు కూడా చోటు కల్పించాలని వారు కోరగా,మంత్రి పచ్చునూరును మండలంగా ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని చెప్పారు.మంత్రి సీతక్కను కలిసిన బృందంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఇల్లంతకుంట,బెజ్జంకి,గన్నేరువరం, మానకొండూర్ మండలాల పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,ముక్కిస రత్నాకర్ రెడ్డి,ముస్కు ఉపేందర్ రెడ్డడి,నందగిరి రవీంద్రచారి,మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి,గుడిసె అయిలయ్య, శ్రీగిరి రంగారావు,పార్టీ నాయకులు ఆకుల సత్యం,ద్యావ శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మన్మోహన్ రావు, ఆర్.తిరుమల్ రెడ్డి,గొల్లెన కొమురయ్య,బుర్ర శ్రీధర్,రెడ్డిగాని రాజు, మాతంగి అనిల్, ఆర్.రాజమల్లయ్య ఉన్నారు.



## ధర్మారం సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల(బీఆర్సీ) తయారీ కేంద్రం ప్రారంభం

కొనరావుపేట, మార్చి 25 (వాయిస్ టుడే); ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగం గా వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో కోనరావుపేట మండలం ధర్మారం లో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రం లో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో కషాయాలు, సేంద్రియ ఎరువు అలాగే తయారీ విధానం పశువుల పెంపకం ఇతర అంశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు రైతులకు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లాకు 9 బయో ఇన్ ఫుట్ రిసోర్స్ సెంటర్(బీఆర్సీ)సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు తయారీ కేంద్రాలు) మంజూరు చేసిందని వెల్లడించారు. ఒక్కో కేంద్రానికి లక్ష రూపాయలు అందజేసిందని తెలిపారు. ఆయా కేంద్రాల్లో సేంద్రియ ఎరువులు, కషాయాలు ఆవు పేడ ఇతర పదార్థాలతో సిద్ధం చేసిన వాటిని రైతులు సాగులో వినియోగించుకునేందుకు తోడ్పాటు అందించేందుకు ఈ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు రైతులు తమ పరిధిలోని సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి తయారీ కేంద్రాలు సందర్శించి సాగులో ఆయా ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ ఆర్థికంగా భరోసా ఇస్తుందని తెలిపారు. దీంతో నేలకు పర్యావరణానికి ఎంతో మేలు అని కలెక్టర్ వివరించారు. కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సాధికారిక సంఘం; బలోపేతం

ముస్తాబాద్, మార్చి 25 (వాయిస్ టుడే) ముస్తాబాద్ మండలం లోని చిప్పలపల్లి గ్రామం లో బీసీ సాధికారిక గ్రామ శాఖను ఏర్పాటు చేశారు. బీసీ సాధికారిక సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య ఆధ్వర్యంలో చిప్పలపల్లి సర్పంచ్ మాశెట్టి లక్ష్మణ్ అధ్యక్షతన అన్ని బీసీ కులాల పెద్ద మనుషుల సమక్షం లో గ్రామశాఖ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వీరవేని అమర్, ఉపాధ్యక్షులుగా మద్ది కుంట రవి, మేకల ఎల్లం, కార్యదర్శిగా గాడిచెర్ల కిషన్, ప్రచార కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా కొడిమ్యాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల దేవేందర్, కోశాధికారిగా జెల్ల బాలనర్సు, ఇన్చార్జిగా సుద్దాల ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా అన్ని కులాల పెద్దలను తీసుకున్నారు. రానున్నటు వంటి రోజుల్లో 42 శాతం బీసీలకు వచ్చే వాటాను సాధించేదాకా, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ సాక్షి గా ఇచ్చినటు వంటి హామీని నిలబెట్టుకోకపోతే ఈ ప్రభుత్వం మీద తిరగబడటం ఖాయం అని, బీసీలంతా ఏకమై దండయాత్ర చేసి ప్రభుత్వం మెడల్ వంచి 42 శాతం రిజర్వేషన్ సాధిస్తామని, సంయుక్తంగా అందరు కలిసి కట్టుగా పోరాటం చేస్తామని తెలిపారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**